

2లో...


## నేడు జరిగే ప్రజా పాలన వార్షిక విజయోత్సవాలను విజయవంతం చేయాలి

భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి


ఆదివారం 24, నవంబర్ 2024 16 పేజీలు

# ఐదు నెలలుగా ఆగిన వేతనాలు

## అర్థాకలితో అలమటిస్తున్న ఓపీఎస్‌లు

**భువనగిరి, ప్రభాతవార్త :** చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న ఓపీఎస్ పంచాయతీ కార్యదర్శులకు నెలలు తరబడి వేతనాలు నిలిచిపోతున్నాయి. వచ్చే కొద్దిపాటి వేతనాలతో కాలం వెళ్ళదీస్తున్న ఓపీఎస్ కార్యదర్శులకు ఆర్థిక భారం తోడవ్వడంతో దొరికిన చోటెల్లా అప్పులు చేస్తూ కుటుంబభారాలను నెట్టుకొస్తున్నారు.




గత ఐదు నెలలుగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ఓపీఎస్ పంచాయతీ కార్యదర్శులకు వేతనాల చెల్లింపులో తీవ్ర జాప్యం నెలకొంటుండడంతో ముందు నుయ్యి వెనుక గొయ్యి అన్న చందంగా వారి పరిస్థితి తయారైంది. నిత్యం సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్న గ్రామపంచాయతీల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఓపీఎస్‌లు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు గ్రామాల్లో ఉంటూ విధులు నిర్వహిస్తున్న నెలవారీగా వచ్చే వేతనాలను సకాలంలో విడుదల చేయలేకపోతున్నారు. వారికి వచ్చే వేతనాల్లో ప్రతి నెల రూ.500ల సెల్‌ఫోన్‌బిల్లులు, సుమారుగా రూ.5వేల విలువ చేసే పెట్రోల్ వినియోగించుకోవాల్సిన పరిస్థితి నెలకొనడంతో ఓపీఎస్ కార్యదర్శుల జీవితాలు సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నాయి. ఇదిలా ఉండగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ ద్వారా విధుల్లో చేరిన ఔట్‌సోర్సింగ్ జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు నెలల తరబడి వేతనాలు అందకపోతుండడంతో

2లో..




2లో..

# బెల్ట్ షాపుల కట్టడిలో ఎమ్మెల్యే ఆదేశాలు.. బేఖాతర్

ఎక్సైజ్ శాఖ అధికారుల కనుసన్నల్లో..

లాభార్జనే ధ్యేయంగా యధేచ్ఛగా కల్తీ మద్యం విక్రయాలు

జొమాటో తరహాలో ప్రత్యేక వాహనాల్లో బెల్టు షాపులకు అరువుపై మద్యం సరఫరా

నిబంధనలకు విరుద్దంగా పర్మిట్ రూముల నిర్వాహణ

మద్యం నియంత్రణకు మునుగోడు ఎమ్మెల్యే కంకణం

బెల్టు షాపుల్లో తరచుగా పట్టుబడుతున్న మద్యం

ప్రభాతవార్త - చౌటుప్పల్/సంస్థాన్‌నారాయణపురం

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్‌నారాయణపురం, చౌటుప్పల్ మండలాలు కల్తీ మద్యం విక్రయాలకు అడ్డాగా మారాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మునుగోడు నియోజకవర్గంలో బెల్టు షాపులను సమూలంగా నిర్మూలించి ఆదర్శ నియోజకవర్గంగా మునుగోడును నిలపాలన్న లక్ష్యంతో స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కంకణం కట్టుకున్నారు. గత 2018 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన నాడే ఏ గ్రామంలోనైతే మద్యం పూర్తిగా విక్రయాలు

# భారమైన.. ఎరువుల ధరలు

కాంప్లెక్స్ ఎరువుల ధరలను పెంచిన కంపెనీలు

రైతులపై మరింత భారం

పెరగని డిఏపి ధర

ధరల తగ్గింపునకు రైతుల డిమాండ్

ప్రభాతవార్త, సూర్యాపేట

వ్యవసాయమే భారంగా పరిణమించిన తరుణంలో కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెరుగుతూ పోతుండడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. ధరల పెరుగుదల మరింత భారంగా పరిణమించిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వానాకాలంలో రైతులు అదునులో వరి సాగు చేశారు. వాతావరణం లో మార్పు ఫలితంగా వరి పైర్లకు తాటాకు తెగులు సోకింది.



2లో..

# ఐదు నెలలుగా ఆగిన వేతనాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారుగా 49 మంది ఓపీఎస్ కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్నారు. గత 10 నెలలుగా గ్రామాల్లో సర్పంచ్‌లు లేకపోవడంతో పరిపాలన వ్యవస్థను పూర్తిగా ఓపీఎస్ కార్యదర్శులపైన ఆధారపడి కొనసాగించాల్సిన దుస్థితి నెలకొన్నా వారికి వచ్చే గౌరవ వేతనాలు సైతం నెలవారీగా ఇవ్వకుండా ఆరు మాసాలకు ఒకసారి చెల్లించాల్సిన దుస్థితి జిల్లాలో నెలకొంది. వచ్చే కొద్దిపాటి వేతనాల్లో జీఎస్‌టీ, పీఎఫ్, ఈఎస్ఐ, కాంట్రాక్టర్ ఏజెన్సీ కమీషన్, ఇతర కటింగ్‌లు పోను నెల రోజులకు చేతికి వచ్చే వేతనం రూ.10వేలు దాటని పరిస్థితులు చోటుచేసుకున్నాయి. రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వం మాత్రం వీరి సేవలకు అరకొర వేతనాలే చెల్లిస్తుంది. కనీసం ప్రతి నెల ఇంటి అద్దె చెల్లించలేని కడు దుర్భర పరిస్థితులతో కాలం వెళ్ళదీస్తున్న ఓపీఎస్‌ల పట్ల కనికరం చూపే నాధుడే కరువయ్యారు. గ్రామాల్లో మల్టీపర్పస్‌గా పనిచేసే కార్మికుల వేతనాలకు సమానంగా ఓపీఎస్ కార్యదర్శులకు వేతనాలు చేతుల్లో మిగలాల్సిన పరిస్థితులు దాపురించినా కనీసం బకాయి వేతనాలను ప్రభుత్వం విడుదల చేయకపోతుండడంతో తమ కుటుంబాల భారం మోయలేక అప్పుల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఇంటింటి సర్వే కార్యక్రమంలో సైతం వీరి పాత్ర కీలకంగా మారింది. ప్రభుత్వం ఏ సంక్షేమ కార్యక్రమం తీసుకున్నా పంచాయతీ కార్యదర్శులపైనే ఆధారపడి ఉండడంతో ఓపీఎస్ కార్యదర్శులు, రెగ్యులర్ కార్యదర్శులతో సమానంగా విధులు నిర్వహిస్తూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నెలల తరబడి పేరుకుపోయిన బకాయి వేతనాలను సకాలంలో ఓపీఎస్ ఖాతాలో జమ చేసి వారికి ప్రత్యేక ఎలవెన్స్ రూపకంగా ఇన్‌సెన్‌టీవ్ నిధులను విడుదల చేసి వారిని ఎలా హక్కున చేర్చుకుంటారో వేచి చూడాల్సిందే.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

**మునగాల, నవంబర్ 23, (ప్రభాతవార్త)**

రాష్ట్ర ప్రభుత్వం రైతుల ధాన్యం విక్రయాలకు ఏర్పాటుచేసిన కొను గోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందుల పవర్ అన్నారు. మండల పరిధిలోని బరకత్ గూడెం గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శని వారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం విక్రయం చేసిన రైతులకు 48 గంటలలో ధాన్యం మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ నేరుగా రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ తాసిల్దార్ ఆంజనేయులు ఆర్ ఐ రామారావు వ్యవసాయ అధికారి బి. రాజు ,పిఎసిఎస్ సీఈవో రాజుల .బసవయ్య, ఏఈఓ రేష్మ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం

## మాజీ సర్పంచ్ ఉపసర్పంచ్‌లకు షోకాజ్ నోటీసులు జారీ

**చిలుకూరు, నవంబర్ 23 ప్రభాతవార్త :**

మండలంలోని జానకీనగర్ గ్రామ పంచాయితీ నిధులు దుర్వినియోగంకు సంబందించి మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్‌లకు శనివారం జిల్లా అధికారి(డీపీఓ) షోకాజ్ నోటసులు జారీ చేశారు. 2013 నుండి 2016 వరకు సర్పంచ్‌గా పని చేసిన పంతులు నాయక్ మృతి చేందడంతో ఆ సమయంలో చేక్ పవర్‌లో ఉన్న ఉపసర్పంచ్ భట్టు శ్యామ్‌సుందర్‌కు ఈ షోకాజ్ నోటీసులు జారీ చేశారు.ఆడీట్‌లో పెర్కొన్న అభ్యంతరాల మేరకు 2019 నుండి 2024 వరకు ఉపసర్పంచ్‌కు సంబందించినరాష్ట్ర ఆర్దిక నిధులు రూ,55,250లు,మరియు14,15వ ఆర్దిక సంఘం నిధులకు సంబందించిరూ,10600ల చోప్పున మొత్తం 65,870లకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరిగంది. 2013-18 కాలంలో పసి చేసిన గుగు లోతు నాగేశ్వరావు పదవి కాలంలో గ్రామ పంచా యితీ సాదారణ నిధులు రూ,2,78,070ల రాష్ట్ర ఆర్థిక సంఘనిదులు రూ,55387, 14,15వ ఆర్థి క సంఘ నిధులు 3,26,668ల చోప్పున మొత్త 6,58,125లకు నిధులు దుర్వినియోగం చేసినందుకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందినవేంటనే మూడు రోజుల్లో రాత పూర్వకంగా సంజాయిసి ఇవ్వాలని నోటీసులో పెర్కొన్నారు. గ్రామానికి చేందిన భట్టు అమృనాయక్ పిర్యాద్ మేరకు విచారణ జరిపి నోటీసులు అందజేసినట్లు ఎంపిడివో గిరిబాబు తెలిపారు. ఇట్టి కాలంలో కాలంలో పంచాయితీ కార్యదరుశలుగా పనిచేసిన రామారావు(రిటైర్డ్) ఆర్ సురేందర్ జె వెంకటేశ్వర్లు(రిటైర్డ్) ఎండి అశియాసుల్తాన్, అశోక్, సురేష్, లక్ష్మీప్రవళికలకు కుడా షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. ఆ కాలంలో రికార్డులు బిల్లులు చూపించి ఆడీట్ చేయించుకోవాలని సూచించారు. లేని పక్షంలో దుర్వినియోగం అయిన డబ్బులు రికవరి చేయడంతో పాటు చట్టపరమైన చర్యలుంటాయని తెలిపారు.

# భారమైన ఎరువుల ధరలు

**(మొదటి పేజీ తరువాయి..)**

నివారణ చర్యలను తీసుకున్నారు. దీంతో పెట్టుబడి కూడా పెరిగింది. వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు వివిధ రకాల మందులను పిచికారి చేసి తెగులు నివారణకు చర్యలు తీసుకొని అదునులో వరి కోతలు కోశారు. అయితే సన్న, దొడ్డు రకం దాన్యం కొనుగోలు నిమిత్తం అధికారులు వేరువేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. 17 తేమ ఉండాలని సూచించడంతో రైతులకు ప్రభుత్వం నిబంధన ఇబ్బందిగా మారింది. తప్పని పరిస్థితుల్లో సన్న రకం ధాన్యాన్ని మధ్య దళారీలకు, మిల్లర్లకు అమ్ముకుంటున్నారు. రైతు భరోసా కింద ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించకపోవడం, ప్రభుత్వ నిబంధనతో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సన్న రకం ధాన్యాన్ని తరలించక నష్టపోతున్న రైతులకు ఎరువుల ధరల పెంపు కూడా తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది. ఏమి పాలు పోనీ ఈ స్థితిలో రైతులు ఉండిపోయారు. ప్రతిసారి ఏదో ఒక ప్రతిబంధకము రైతులపై పడుతుండడంతో కోలుకోలేకపోతున్నారు. యాసంగి వ్యవసాయ పనులు ప్రారంభించేందుకు రైతులు సిద్ధమవుతున్న తరుణంలో కాంప్లెక్స్ ఎరువులు ధరలు పెరగడంతో ఆవేదన చెందుతున్నారు. మూడు రకాల కాంప్లెక్స్ ఎరువుల ధరలను కంపెనీలు పెంచాయి. ఒక్కొక్క కాంప్లెక్స్ ఎరువు ధర 100 రూపాయలు పెరిగింది. ఈ క్రమంలో మరింత భారం పడడంతో వ్యవసాయము చేసేది ఎలా అని ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా రైతులపై కోట్ల రూపాయల భారం పడనుంది. ఒక్క సూర్యపేట జిల్లాలో రూ.2.50 కోట్ల రూపాయల భారం పడనుంది. 2020 13 కాంప్లెక్స్ ఎరువు ధర ఇంతకుముందు 1200 రూపాయలు ఉండగా ప్రస్తుతము 1300 రూపాయలకు పెరిగింది. ఒక్కసారిగా 100 రూపాయలకు పెంచారు. 14 3514 కాంప్లెక్స్ ఎరువు ఇంతకుముందు 1700 రూపాయలు ఉండగా ప్రస్తుతము 1800 రూపాయలకు పెంచారు. 24 240 కాంప్లెక్స్ ఎరువు గతంలో 1700 రూపాయలు ఉండగా ప్రస్తుతం 1800 రూపాయలకు పెంచారు. దీంతో రైతులపై మరింత పెట్టుబడి భారం పెరగనుంది. అంతర్జాతీయ మార్కెట్లో డాలర్ విలువ పెరిగి రూపాయి విలువ తగ్గడంతో ఎరువుల ధరల పెరుగుదలపై ప్రభావం చూపినట్లు పేర్కొంటున్నారు. ఎరువుల తయారీకి వాడే పాస్ప రిక్ ఆమ్లం, అమోనియా తదితర సరుకులు అవసరం. ఈ క్రమంలోనే కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెంచడం జరిగిందని కంపెనీల నిర్వాహకులు అంటున్నారు. ఎరువుల తయారీకి ఉపయోగించే మెటీరియల్ ధరలు పెరగడం ఎరుల ధరల పెరుగుదలకు కారణమైంది. ఈ సంవత్సరము ఆశించిన స్థాయిలో వర్షాలు కురిసాయి. నాగార్జునసాగర్ ఎడమ కాలువ నీరు కూడా విడుదల చేశారు. కాల్వ, వ్యవసాయ బావులు బోర్ల కింద పెద్ద ఎత్తున వరి సాగు చేస్తున్నారు, పత్తి సాగు తగ్గి వరి సాగు పెరిగిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం యాసంగి సీజన్లో పెద్ద ఎత్తున వరి సాగుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. ఒక్కసారిగా ఎరువుల ధరలు పెరగడంతో రైతులకు పాలు పోవడం లేదు. రైతులు వారితోపాటు ఇతర పంటల సాగు సిద్ధమవుతున్నారు. సదరు పంటలకు డిఏపి యూరియా అవసరం కావడంతోడిమాండ్ ఏర్పడింది. ఈ క్రమంలో పలు ఎరువుల కంపెనీలు డిఏపి, యూరియాకు, గుళికలు, నాకు యూరియాకు, పొటాషియం తదితర పోషకాలకు లింకు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని పలువురు రిటైల్ డీలర్లు అంటున్నారు. వానాకాలం సీజన్లో రైతులు నష్టపోగా యాసంగిలోనైనా నష్టం జరగకుండా చూడాలని ప్రభుత్వాన్ని పలు రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఎరువుల ధరల పెంపు విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలంటున్నారు. డీఏపీ ధర మాత్రం పెంచలేదు. డీఏపీ ధర పెరగదని కంపెనీలు అంటున్నాయి.

# బెల్టు షాపుల కట్టడిలో ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతర్

**(మొదటి పేజీ తరువాయి..)**

నిషేదిస్తే ఆ గ్రామానికి తన సొంత నిధులు రూ.5 లక్షలు ఇస్తానని హామీ ఇచ్చారు. ఆ సమయంలో మండలంలోని అల్లందేవిచెర్వు గ్రామంలో పూర్తిగా మద్యపాన నిషేదిగ గ్రామంగా గ్రామ మహిళలు కంకణం కట్టుకుని తీర్చిదిద్దారు. ఆ గ్రామానికి రూ.రూ.5 లక్షల నగదు సైతం అందజేశారు. మిగతా గ్రామాల్లో అమలు చేయలేకపోయారు. తదనంతరం ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు.. ఆ తర్వాత 2024 తిరిగి మునుగోడు ఎమ్మెల్యేగా గెలిచిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నియోజవకర్గంలో పూరి_గా బెల్_ షాపులను నిర్మూలించిన గ్రామానికి అధిక నిధులకు నిధులు కేటాయించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. ఈ విషయంపై ఎక్సైజ్ శాఖ అధికారులతో పలుమార్లు సమీక్షా సమావేశాలను ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేశారు. ఏ ఒక్క పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారులు తమ ఆదేశాలను భే ఖాతర్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే ప్రత్యేక్షంగా హెచ్చరికలు జారీ చేశారు. కానీ సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారుల కన్ను సన్నల్లో మద్యం షాపుల నిర్వాహకులు తమకేమి పట్టనట్లుగా వ్యవహారిస్తున్నారు. మద్యం విక్రయాలను పెంచి లాభాలను గడించాలన్న లక్ష్యంతో గ్రామ గ్రామాన బెల్టు షాపులను రహస్యంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటూ మద్యంను నేరుగా బెల్టు షాపులకు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి సరఫరా చేయడం చూస్తుంటే ఎమ్మెల్యే ఆదేశాలను ఎవ్వరు పరిగణలోకి తీసుకోవడం లేదన్న గుసగుసలు లేకపోలేదు.

**హిందూ పండుగల ముందు విచ్చల విడిగా కల్తీ మద్యం విక్రయాలు..**

నారాయణపురం, చౌటుప్పల్ మండలాల్లో పలు మద్యం షాపులు ఉదయం 7 గంటలకే తెరిచి నిబంధనలను తుంగలో తొక్కారన్న విమర్శలు లేకపోలేదు. దసరా రోజు ఉదయం 8.30 గంటలకు చౌటుప్పల్‌లోని శ్రీ సాయి, సాయిదుర్గా, ఎవిఆర్.వైన్స్, ఎస్‌వి వైన్స్ షాపులు తెరువడంతో పోలీసు అధికారులు స్పందించి కేసులు నమోదు చేశారు. నారాయణపురం మండలంలో 3 మద్యం షాపులు, చౌటుప్పల్ మండంలో 11 మద్యం షాపులకు అనుమతి ఉంది. అదే విధంగా ఇటీవల నారాయణపురంలోని మహంకాళి వైన్ షాపులో ఇటీవల ఓ వ్యక్తి కింగ్ ఫిషన్ కంపెనీకి చెందిన ఆరు బీర్లను కొనుగోలు చేశాడు. ఇంటికి వెళ్లిన తర్వాత తాగేందుకు బీరును పరిశీలించగా అందులో పూర్తిగా నాచుతో నిండి ఉంది. దీంతో ఖంగుతిన్న మద్యం ప్రియుడు తిరిగి బాటిల్‌ను తీసుకుని సదరు వైన్స్ షాపు వద్దకు వెళ్లారు. షాపు నిర్వాహకులు ఒక్క సారిగా మద్యం ప్రియులను కంగుతినిపించేలా నిర్లక్ష్యపు సమాదానం చెప్పి ఎదురు దాడికి దిగినట్లు సదరు వ్యక్తులు మీడియాకు వెల్లడించారు. మా వద్ద కొనుగోలు చేసినట్లు ఏ ఆదారం ఉందని ఎదురు దాడికి దిగారన్నారు. ఈ విషయాన్ని మద్యం ప్రియులు ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలుపగా వారు సైతం అదే తరహా సమాదానం చెప్పడంతో మద్యం ప్రియులు అవాక్కయ్యారు. ఇదంతా ఎక్సైజ్ శాఖ అధికారుల కను సన్నల్లోనే జరుగుతుందని తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. ఇదంతా జరుగుతున్నా షాపు నిర్వాహకులపై ఎలాంటి చర్యలకు ఉపక్రమించకపోవడంతో ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యంకు అద్దం పడుతుందని పలువురు ఆరోపణలు చేస్తున్నారు. గతంలో సైతం నారాయణపురం కేంద్రంగా కల్తీ మద్యం విక్రయాలు జోరుగా సాగాయి. అయినా అధికారులు నామ మాత్రపు కేసులు చేసి చేతులు దులుపుకున్నారని, ఈ విషయంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మద్యం ప్రియులు డిమాండ్ చేశారు.

మునుగోడు నియోజకవర్గం పరిధిలోని యాదాద్రి జిల్లాకు చెందిన చౌటుప్పల్, సంస్థాన్‌నారాయణపురం మండలాలు ఉన్నాయి. ఈ రెండు మండలాలతో పాటు రామన్నపేటను కలిసి ఎక్సైజ్ శాఖ సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేసి ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేస్తూ ఆయా మండలాల్లో అక్రమ మద్యం విక్రయాలు, గుండంబా, నాటు సారాయి విక్రయాలను అరికట్టేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. కానీ ఎక్సైజ్ అధికారులు మద్యం షాపు నిర్వాహకులు ఇచ్చే అమ్యామ్యాలకు అవేమి పట్టనట్లుగా వ్యవహారిస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు. కాగా చౌటుప్పల్ మండల వ్యాప్తంగా 11 మద్యం షాపులు ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశాలను బేఖారత్ చేస్తూ ప్రతి షాపు పరిధిలో పదుల సంఖ్యలో బెల్_ షాపులను ఏర్పాటు చేసుకునేలా మద్యం షాపుల నిర్వాహకులను పరోహంగా ప్రోత్సహిస్తున్నారని విమర్శలు లేకపోలేదు. దీంతో నియోజకవర్గంలోకి వచ్చే నారాయణపురం, చౌటుప్పల్ మండలాల పరిధిలో మొత్తం 14 మద్యం షాపులు ఉండగా వాటి పరిధిలో వందల సంఖ్యలో అనధికారికంగా బెల్టు షాపులు వెలసినట్లు తెలుస్తుంది. సదరు మండలాల్లో పేరొందిన ప్రాంతాల్లో బెల్టు షాపులను 80 శాతం వరకు కట్టడి చేసినా వాటి స్థానాల్లో రహసత్యంగా గల్లీలో బెల్టు షాపులను ఏర్పాటు చేసుకుని కొత్త వారికి మద్యంను విక్రయించకుండా పాత, తెలిసిన వారికే మద్యంను విక్రయిస్తున్నారన్న ఆరోపనలు లేకపోలేదు. మద్యం షాపుల వద్ద ఏర్పాటు చేసిన పర్మిట్ గదులు బార్లను తలపించేలా కొనసాగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో గల్లి గల్లితో పాటు ప్రతి కిరాణా దుకాణం, టీ, కూల్‌డ్రింక్స్ దుకాణాల్లో మద్యం అమ్మకాలు సాగుతున్నాయి. ఇదే అదునుగా తీసుకుని మద్యం వ్యాపారులు పోటీపడి బెల్టు షాపులకు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి అరువుపై మద్యంను చేరవేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇది బెల్టు దుకాణ యాజమానులకు ఊరట ఇస్తుండగా పల్లెలు మద్యం నిల్వలతో కలకలాడుతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రభుత్వం ఒకవైపు బెల్టు షాపులను సహించబోమని చెబుతుండగా ఎక్సైజ్ అధికారులు అవేమి పట్టినట్లుగా కనపడటం లేదు. సంస్థాన్ మండలంలో 100 బెల్టు దుకాణాలు కొలువు దీరినట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా నాటు సారాయి కూడా విచ్చల విడిగా తయారు చేస్తున్నట్లు సమాచారం. విస్తారంగా నాటు సారాయిని తయారు చేసిన కొంత మందిని ఇటీవల బైండోవర్ పేరుతో కేసులు చేసి తూత మంత్రంగా ఎక్సైజ్ శాఖ అధికారులు వ్యవహారించడంపై ఈ ప్రాంత మహిళా సంఘాల ప్రతినిధులు వాపోతున్నారు.

**రామన్నపేట మండలంలో..**

"కాదేది కల్తీకనర్హం" అనే చందంగా ఉంది ఇక్కడి మద్యం వ్యాపారుల తీరు. మండల కేంద్రంలో నాలుగు వైన్స్ షాపులుండగా ఇందులో అధికశాతం మద్యం మండల వ్యాప్తంగా ఉన్న బెల్టు దుఖానాలకే సరఫరాకు అత్యంత ప్రాతన్యతనిస్తుండటం గమనార్హం. ఒక్క మండల కేంద్రంలోనే 30కి పైగా బెల్టుషాపులు నడుస్తుండటమే కాకుండా మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాలలో ఒక్కో గ్రామానికి 10నుండి 15 బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు. కాగా కొంతమంది వైన్స్ వ్యాపారులు ఈ రంగంలో అన్ని రకాల లలితకళలు తెలిసిన వారు ఏవిధంగా కల్తీ మద్యాన్ని సమకూర్చవచ్చో తెలిసిన నిష్ణాతులైన వ్యాపారులు ఉండటంతో ఈ అక్రమ కల్తీమద్యం వ్యాపారం మూడు పువ్వులూ ఆరు కాయలుగా సాగుతుంది. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న బ్రాండ్లకు సంబందించిన మద్యాన్ని, బీర్లను వైన్స్‌ల నిర్వాహకులు వైన్స్‌ల్లో అందుబాటులో పెట్టకుండా బెల్టు దుఖాణాలకు సరఫరా చేస్తూ వాటి ద్వారా అధిక ధరలకు అమ్మకాలు చేస్తూ అక్రమార్జనకు తెగబడుతున్నారని మద్యం ప్రియులు ప్రతీ రోజూ వైన్స్‌ల ఎదుట గొగ్గోలు పెడుతుండటం నిత్యకృత్యంగా మారింది. ప్రభుత్వ నిబంధలకు అనుగుణంగా వైన్స్‌లు తెరవాలంటే సమయపాలన పాటించాల్సి ఉంటుందని బెల్టుషాపులకు ఈ నిబంధనలు ఉండవన్న ధీమాతో బెల్టు వ్యాపారులతో కుమ్మక్కై ఈ అక్రమ వ్యాపారానికి తెరలేపారు. ఇది ప్రతీనిత్యం జరిగే తంతే అయినా ఈ అక్రమ మద్యంతో బలయ్యేది మాత్రం రోజువారి పేదకార్మికులు, యువకులే ఇంత జరుగుతున్నా సంబందిత అధికారులు పట్టించుకోకుండా వ్యవహరిస్తుండటంతో వారి కనుసన్నలల్లో ఈ తతంగమంతా నడుస్తున్నట్లు పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ ఉన్నతాధికారులు స్పందించి ఈ అక్రమ మద్యాన్ని అరికట్టి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని మద్యం ప్రియులు కోరుతున్నారు.

# పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా కేసులో మరో ఇద్దరు అరెస్ట్

–మరో ఇద్దరు కీలక ఆంధ్రా వ్యాపారులపై రౌడీషీట్ నమోదు

–వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి రాజశేఖర్‌రాజు

**మిర్యాలగూడ, నవంబర్ 23 ప్రభాతవార్త** రేషన్ బియ్యం అక్రమ దందా నిర్వహించే వారిని ఉక్కుపాదంతో అణిచి వేస్తామని, పిడి యాక్ట్ నమోదు చేస్తామని మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్ రాజు పేర్కొన్నారు. శనివారం మిర్యాలగూడ సబ్ డివిజన్ పోలీస్ కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలోడిఎస్‌పి మాట్లాడుతూ ఇటీవల రేషన్ బియ్యం కేసులో పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. గత ఈనెల 24న అంధ్రప్రాంతానికి అక్రమ బియ్యం తరలి స్తుండగా దామరచర్ల మండల కేంద్రంలో వాహనం బోల్తా పడి కూలి ఒకరుమృతి చెందగా మరికొందరు గాయాల పాలయ్యారన్నారు. ఈ కేసును లోతుగా విచారించిన పోలీసులకు అంధ్రకు చెందిన కీలక నిందితులను ఇప్పటికే అరెస్ట్ చేశారు. ఇదే కేసుకు సంబంధం ఉన్న బండావత్ సర్దార్‌ను అరెస్ట్ చేశారు. దామరచర్ల మండలం బండావత్‌తండాకు చెందినసర్దార్ కొంత కాలంగా రేషన్ బియ్యం కొనుగోలు చేసి, అంధ్ర వ్యాపారులకు ఎక్కువ ధరకు విక్రయిస్తూ అక్రమ దందా కొనసాగిస్తున్నాడని,ఈ క్రమంలో 24న జరిగిన ఘటనలో సదరు సర్దార్ ఇంటి నుండే అంధ్ర వ్యాపారులకు బియ్యం సరఫరా జరిగినట్లు పోలీస్ విచారణలోవెల్లడి కావడంతో పరారీలో ఉన్న అతన్ని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఇతనిపై వాడపల్లి స్టేషన్‌లో మూడుకేసులు నమోదైనట్లు తెలిపారు. నర్సింహ్మారావు అనుచరుడైన ఎపిలోని కారంపూడి మండలం కొదమగుండ్ల గ్రామానికి చెందిన కామేశ్వరరావు ఇటీవల 13 క్వింటాళ్ల రేషన్ బియ్యం తరలిస్తున్న కేసులో అరెస్ట్ చేసినట్లు చెప్పారు. రేషన్ మాఫియా కీలక నిందితుడు నర్సింహ్మారావుపై 9 ఏళ్లలో 15 కేసులు నమోదు తెలంగాణ రాష్ట్ర హద్దు వాడపల్లికి సమీపంలో ఉన్నటువంటి ఎపిలోని దాచేపల్లికి చెందిన



ముందపాటి నర్సింహ్మారావు మిర్యాలగూడ, దామరచర్ల ప్రాంతాల్లో రేషన్ బియ్యం అక్రమ వ్యాపారులతో కుమ్మక్కై ఏజెంట్ల సాయంతో 2015 నుంచి ఈ ఏడాది 2024 అక్టోబర్ వరకు భారీ మొత్తంలో రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎపికి తరలించినట్లు చెప్పారు. ఇతనిపై వాడపల్లి సహ ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలో మొత్తం 15 కేసులు నమోదు కాగా తాజా కేసులో మాత్రమే అరెస్ట్ చేయడం గమనార్హం. ఇతని ప్రధాన అనుచరుడైన కల్లూరి లింగయ్యపై సైతం అక్రమ రేషన్ రవాణాపై 11 కేసులు కావడం విశేషం.మరో అనుచరుడైన వల్లపు కామేశ్వరరావుపై నేరేడుచర్ల స్రాప్, హాలియా, నాగార్జునసాగర్ పరిధిలోని పోలీస్‌స్టేషన్‌లో రేషన్ అక్రమ రవాణాలపైకేసులైనట్లు పోలీసులు చెప్పారు. జిల్లా ఎస్‌పి ఆదేశాలతో నర్సింహ్మారావు, లింగయ్యలపై రౌడీషీట్ నమోదు చేసినట్లు తెలిపారు. బియ్యం అక్రమ దందాకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ రూరల్ సిఐ కె.వీరబాబు, వాడపల్లి ఎస్ఐ హరికృష్ణలున్నారు.

## కుక్క అడ్డురావడంతో బైక్ అదుపుతప్పి ఇద్దరికి గాయాలు

*అడ్డగూడూరు, నవంబర్ 23, ప్రభాత వార్త:*

మండలంలోని చౌల్లరామారం గిడ్డంగుల గోదాం వద్ద బైక్ అదుపుతప్పి కింద పడిపోవడంతో ఇద్దరు వ్యక్తులకు గాయాలైన సంఘటన శనివారం చోటుచేసుకుంది.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతరంకు చెందిన శీలం వెంకన్న, వజ్జాలు లింగయ్య చక్రవాహనంపై మోత్కూర్ మండలం దాచారంలోని బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో రోడ్డుమీదకు కుక్క అడ్డు రావడంతో బైకు అదుపుతప్పి పడిపోయింది. దీంతో గాయాలైన వారిద్దరిని చికిత్స నిమిత్తం 108 లో సూర్యాపేట ఆసుపత్రికి తరలించారు. సినీ ఫక్కీలో పశువులు తరలింపు ..డీసీఎం లో కింద పశువులు, పైన కొబ్బరి బోండాలుమోతె.. నవంబర్ 23, ప్రభాతవార్త.. సినీ ఫక్కీలో పశువులు



తరలిస్తుండగా మండల పరిధిలోని టోల్గేట్ వద్ద పోలీసులు శనివారం పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విశాఖ జిల్లా తునికి చెందిన బాలనాగు సంతలో 14 పశువులను కొనుగోలు చేశాడు. డీసీఎంలో పశువుల పైన చెక్కలు పేర్చి, ఎవరికి అనుమానం రాకుండా కొబ్బరి బొండాల బస్తాలు వేసి సినీ ఫక్కిలో, పశువులను హైదరాబాదు లోని బహదూర్ పుర లోని మటన్ షాప్ కి తరలిస్తున్నారు. మామిల్లగూడెంలోని టోల్ ప్లాజా వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా పట్టుబడ్డారు. పట్టుకున్న పశువులను హైదరాబాదులోని జియాగూడ గోశాలకు తరలించినట్లు ఎస్సై తెలిపారు. ముగ్గురుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## వరి కొయ్యలను భూమిలో కలియదున్నాలి

మండల వ్యవసాయ అధికారి



**హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 23:** వరి కోతల అనంతరం రైతులు వరి కొయ్యలను కాలుస్తున్నారని వరి కొయ్యలను భూమిలో కలియదున్నాలని అనుముల మండల వ్యవసాయ అధికారి సరిత తెలిపారు. శనివారం అనుముల మండలం యాచారం గ్రామంలోని రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరి కొయ్యలను తగలబెట్టడం వల్ల వాతావరణ కాలుష్యం ఏర్పడడంతో పాటు భూమిలో ఉండే వివిధ రకాల ఉపయోగకరమైన సూక్ష్మజీవులు, వానపాములు చనిపోవడం జరుగుతుందని అంతేకాకుండా భూమిలోని పోషకాలు నశిస్తాయి అన్నారు. వరి కొయ్యలను భూమిలోనే కలియదుండడం వల్ల కొయ్యలు భూమిలో కలిసి సేంద్రియ కార్బనం పెరిగి నేలలోనే పోషకాల స్థాయి పెరిగి భూమి సారవంతంగా మారుతుంది అన్నారు. వరి కొయ్యలు నేలలో తొందరగా మొరగడానికి ఎస్ ఎస్ పి (సింగిల్ సూపర్ పాస్పెట్ )ను పొలంలో చల్లి భూమిలో కలియదున్నాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ అరవింద్, వ్యవసాయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి వివాదంలో అన్న చేతిలో తమ్ముడు హత్య

*గరిడేపల్లి,నవంబరు23(ప్రభాతవార్త)*



ఆస్తి వివాదంలో తోడబుట్టిన తమ్ముడి ని అన్న హత్య చేసిన సంఘటన గరిడేపల్లి మండలం రంగాపురం గ్రామంలో శనివారం జరిగింది. పోలీసులు వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నకిరికంటి అంజయ్య, తమ్ముడు నకిరికంటి సంజీవ్(26) కు ఇంటిస్థలం, వ్యవసాయ భూమి విషయంలో కొంత కాలంగా కుటుంబ తగాదాలు జరుగు తున్నాయి. శనివారం ఇంటి స్థలం విషయంలో ఇరువురు ఘర్షణ పడగా అంజయ్య పక్కనే ఉన్న రోకలి బండ తో తమ్ముడు తలపై కొట్టడంతో సంజీవ్ అక్కడికక్కడే మృతి చెందాడు .మృతుని భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపారు.

## చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో జిల్లా స్థాయికి ఎంపిక అయిన టైం స్కూల్ విద్యార్థులు

*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 23:*

జన విజ్ఞాన వేదిక నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ లో అనుముల మండల స్థాయిలో హాలియాలోని టైం పాఠశాలకు చెందిన ఓ. జశ్వంత్ 8వ తరగతి, తీ. దీక్షిత్ కుమార్, దీ. సాయిభవజ్ఞ 10వ తరగతి విద్యార్థులు మొదటి స్థానం సాధించి. జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను టైం పాఠశాల డైరెక్టర్ మందా నరేందర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ కత్తి కోటిరెడ్డిలు విద్యార్థులను అభినందించినారు. కార్యక్రమంలో రి.జు. జు. జిల్లా బాధ్యులు లింగాల సైదులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఇంట్లో దొంగలు పడి బంగారం, నగదు చోరీ

*చండూరు,23నవంబర్,ప్రభాతవార్త:*



చండూరు మున్సిపాలిటీలోని 1వ వార్డులో ఒక ఇంట్లో దొంగలుపడి 25 తులాల బంగారం, 50తులాల వెండి,70వేల నగదు చోరీకి గురయిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. సిఐ వెంకటయ్య ,ఎస్ఐ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం చండూరు మున్సిపాలిటీలోని 1వ వార్డులో ఆంజనేయస్వామి గుడి సమీపంలో ఉన్న మొగుదాల కవిత ఇంట్లో దొంగలు పడగా, బీరువాలో దాచిన లాంగ్ చైన్ ,చంద్రహారం, నెక్లెస్, చైన్, రింగులు, చెవి కమ్మలు,బిస్కెట్ బంగారం మొత్తం కలిపి సుమారు 25 తులాల బంగారంతోపాటు 50 తులాల వెండి,70వేల నగదు అపహరణకు గురైనట్లు ఇంటి యజమానురాలు మొగుదాల కవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.కాగా దొంగతనం జరిగిన ప్రదేశాన్ని సిఐ ఏ వెంకటయ్య, ఎస్ఐ ఎన్ వెంకన్న, పోలీస్ సిబ్బంది పరిశీలించారు.దీనిపై దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## మాజీ సర్పంచ్ అంజయ్య మృతదేహానికి నివాళులు


...పల్లె రవికుమార్‌గౌడ్



**మర్రిగూడ,23నవంబర్,ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మర్రిగూడ మండలం తిరుగండ్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ అంజయ్య భౌతికకాయానికి శనివారం తెలంగాణ కల్లు గీత కార్పోరేషన్ ఛైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్‌పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచులు చెరుకు లింగం గౌడ్,అయిలి నర్సింహగౌడ్,జంగయ్యగౌడ్, గౌడ సంఘం నాయకులు పందుల రాములు గౌడ్, బిఆర్ఎస్ నాయకులు నీళ్ల లింగస్వామి,ఎముడాల రాణి తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

*చిట్యాల రూరల్, నవంబర్ 23, ప్రభాతవార్త :*



రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామ పరిధిలోని జాతీయ రహదారిపై శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ వైపు నుండి చిట్యాల వైపు నడుచుకుంటూ వెళ్తున్న గుర్తుతెలియని ఓవ్యక్తి(40)ని టీఎస్ 07 జెక్యూ9459 నెంబరు గల స్కోడా కారు అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చి ఢీకొట్టింది. దీంతో ఆవ్యక్తి తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గుండ్రాంపల్లి పంచాయతీ కార్యదర్శి ఎం. కృష్ణయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నకిరేకంటి ధర్మా తెలిపారు.

# మెరుగైన ఫలితాలు సాధించాలి

నడిగూడెం, నవంబర్ 23, ప్రభాతవార్త.

స్థానిక బాలికల ఉన్నత పాఠశాలను శనివారము తాసిల్దార్ సరిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం పథకం అమలు తీరును పరిశీలించారు. మెనూ సక్రమంగా అమలు చేయాలని ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించే విషయమై ఆరా తీశారు. ప్రత్యేక తరగతులు నిర్వహించడంతోపాటు ఈ విద్యా సంవత్సరం 10వ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలి అన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ పాఠశాల, విద్యార్థుల అభివృద్ధికి పాటుపడాలన్నారు. అదేవిధంగా స్థానిక బిసి బాలికల హాస్టల్ తనిఖీ చేశారు. విద్యార్థుల సంఖ్య అడిగి తెలుసుకున్నారు. బాలికలకు సరిపడా సౌకర్యాలు



ఉన్నాయాఅనే విషయమై ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గోపాలకృష్ణ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, హాస్టల్ మ్యాట్రిన్ తదితరులు పాల్గొన్నారు

# సీనియర్ విద్యార్థులు జూనియర్లకు మార్గదర్శకంగా ఉండాలి

కోదాడ నవంబర్ 23 ప్రభాతవార్త:



సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు మార్గదర్శకంగా నిలవాలని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అన్నారు. శనివారం స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లమా ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగత వేడుకలు మరియు తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఏర్పాటుచేసిన వీడ్కోలు వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కళాశాల స్థాపించిన నాటి నుండి నేటి వరకు వేలాదిమంది విద్యార్థులు ఉన్నత విద్యలు పూర్తిచేసి దేశ విదేశాల్లో ఉన్నత స్థాయి ఉద్యోగాలు ఉన్నారని జూనియర్ విద్యార్థులు వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున రావు మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తుందన్నారు ఉన్నత ప్రమాణాలతో కళాశాల రాష్ట్రంలో పేరుగాంచిందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హెచ్వోడీలు రమేష్, జనార్దన్, ప్రవంతి,నరేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

# నరసింహపురం ఆలయ భూముల అన్యక్రాంతం పై లోకయుక్త విచారణ

మునగాల నవంబర్ 23 ప్రభాతవార్త



నరసింహపురం దేవాలయ భూముల అన్యక్రాంతం పై లోకయుక్త అధికారులు శనివారం విచారణ చేపట్టారు. మండల పరిధిలోని నరసింహపురం గ్రామంలో వెలసిన శ్రీ కోదండరామ స్వామి దేవాలయానికి సంబంధించిన దేవాలయ వ్యవసాయ భూమి అన్యక్రాంతమైందని గతంలో గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ హైదరాబాదులోని లోకాయుక్త ను ఆశ్రయించి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే కాగా లోకయుక్త మౌఖిక ఆదేశాలతో శనివారం మండల పరిధిలోని నరసింహ పురం గ్రామంలో కోదండ రామస్వామి దేవాలయం నందు లోకయుక్త విచారణ బృందం మండల అధికారులు రెవెన్యూ పోలీస్ గ్రామ ప్రజలు పెద్దలు భక్తులు దేవాలయ కమిటీ సభ్యుల సమక్షంలో బహిరంగ విచారణ చేపట్టారు. పూర్తిస్థాయిలో వివరాలు సేకరించడం జరిగింది. ఇట్టి నివేదికను ఉన్నత స్థాయి అధికారులకు అందించనున్నట్లు చెప్పారు ఈ విచారణలో లోకయుక్త డిప్యూటీ కలెక్టర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్ కె అనిత, దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ నల్గొండ ఏ సులోచన, దేవాదాయశాఖ తహసీల్దార్లు హైదరాబాద్ ఎన్ విజయలక్ష్మి, కే గిరిధర్ ,ఎం హరిత, ఈఓ ఇన్స్పెక్టర్ మిర్యాలగూడెం పీ ఏడుకొండలు ఈఓఇన్స్పెక్టర్ నల్లగొండ బిసుమతి ఈఓలు వెంకట నారాయణ ,లక్ష్మణరావు, చలపతి, సత్యనారాయణ రెడ్డి, మేనేజర్ మృత్యుంజయ శాస్త్రి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్, రెవెన్యూ అధికారి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# సభ విజయవంతానికై ప్రచారం

నడిగూడెం, నవంబర్ 23, ప్రభాతవార్త.



మండలంలోని రామాపురం, రత్నవరం గ్రామాలలో శనివారం ఈనెల 29న సూర్యాపేటలో జరిగే సిపిఎం భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ ఆ పార్టీ నాయ కులు ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సిపిఎం పోరాటం చేస్తుందన్నారు. ప్రభుత్వము అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీల విషయంలో నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఇచ్చిన హామీలు అమలులో ప్రభుత్వం విఫలమైందన్నారు. బహిరంగ సభకు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, కే సైదులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

చిలుకూరు, నవంబర్ 23 ప్రభాతవార్త :




కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు నేర్లకంటి శ్రీకాంత్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని డిఎన్ భవన్‌లో జరిగిన ఏఐవైఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు యువతకు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయ్యాలన్నారు.నిరుద్యోగులకు భృతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ నిర్వహించే ఉద్యమాలకు యువత అండగా నిలవాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిలక రాజు, చేపూరి కొండల్, మండల అధ్యక్షులు కార్యదర్శి అనంతుల రాము, కదారు మధు, నాయకులు సుందర్, వీరయ్య, షయాజ్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.




# మెనూ సక్రమంగా అమలు చేయాలి

నడిగూడెం, నవంబర్ 23, ప్రభాతవార్త.



మండలంలోని సిరిపురం ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో శనివారము మధ్యాహ్న భోజనాన్ని మండల విద్యాశాఖ అధికారి బి. ఉపేందర్ రావు, ఎంపీడీవో సయ్యద్ ఇమామ్ తనిఖీ చేశారు. మెనూ సక్రమంగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు భోజన పథకాన్ని అమలు చేస్తున్నందున పటిష్టంగా నిర్వహించాలన్నారు. రోజువారీగా అందజేసే మెనూ చార్ట్ ను పరిశీలించారు. పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాంపల్లి సతీష్ కుమార్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ట్యాగులతో సంబంధం లేకుండా రైతుల ధాన్యం కొనుగోలు చేయాలి

కోదాడ నవంబర్ 23 ప్రభాతవార్త:



కొనుగోలు కేంద్రాల్లో ట్యాగులతో సంబంధం లేకుండా ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తమ్మర ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో కలిసి మాట్లాడారు. సన్న ధాన్యం విక్రయించిన ప్రతి బస్తాకు ట్యాగులు వెయ్యాలంటూ ప్రభుత్వం నిబంధన పెట్టడంతో రైతులకు ఇబ్బందికరంగా ఉందన్నారు. సరిపడా ట్యాగులు రాక కేంద్రల్లో ధాన్యం ఎక్కడి రాశులు అక్కడే ఉన్నాయని 26 నుంచి భారీ వర్షాలు తుఫాను వచ్చే అవకాశం ఉన్నందున రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సరిపడా ట్యాగులు సరఫరా చేయాలన్నారు. లేనిపక్షంలో ట్యాగులతో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలన్నారు.

# వెండి పంచ హారతి బహుకరణ

**నడిగూడెం, నవంబర్ 23, ప్రభాతవార్త.** స్థానిక శ్రీకోదండ రామస్వామి దేవస్థానానికి నడిగూడెం గ్రామానికి చెందిన బుస్సా మహేష్ సులోచనల కుమార్తె దివ్యశ్రీ శనివారం వెండి పంచ హారతిని బహూకరించారు ఆలయ పూజారి ఎస్వీబ వరదాచార్యులు ప్రత్యేక పూజలు చేసి స్వామివారికి హారతి



ఇచ్చారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సూర్యప్రకాశరావు, భారతమ్మ, విజయ, పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



*నడిగూడెం, నవంబర్ 23, ప్రభాతవార్త.*

మండలం లోని తెల్లబల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల1 లో శనివారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన తీరు ఆకట్టుకుంది. డి ఈ ఓ గా సహస్ర, ఎం.ఈ.ఓగా ఇందు ,హెడ్మాస్టర్ గా లిఖిత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా భరత్, గోపి లు విధులను చక్కగా నిర్వర్తించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. పద్మావతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరస్వామి ఉపాధ్యాయులు స్వరూప, సిఆర్పి నందిగామ. రామారావు ఝాన్సీ గ్రామస్తులు వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

*నడిగూడెం, నవంబర్ 23, ప్రభాతవార్త.*



నడిగూడెంలో మానవ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు స్థానిక గురుకుల పాఠశాల స్వేరో ఫైలాన్ వద్ద శనివారంఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగామానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పందిటి క్రాంతి కుమార్ కేక్ కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దాసరి శ్రీను ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బిఆర్ఎస్ పార్టీ .గంటేపంగు నాగార్జున పాతకోట్ల అశోకు ఆకాష్ నాగారపు రోహిత్ పందిటి బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశాఖామంత్రికి ఘన స్వాగతం పలికిన నాయకులు



*నార్కట్‌పల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త*

నల్లగొండ పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న మాదిగ మాదిగ ఉపకులాల మమాసభకు హాజరయ్యేందుకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాహా మంత్రి దామోదర రాజనర్సింహ్మాకు నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో జిల్లా ఎంపిటిసిల ఫోరం మాజి అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సనియర్ నాయకులు పాశం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు.పట్టణ శివారులోని వివేరా హోటల్ వద్ద ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛాలను అందించి స్వాగతం పలికారు.

# విద్యార్థులకు నాణ్యత లేకుండా భోజనం పెడితే చర్యలు తప్పవు

: జిల్లా కలెక్టర్ హనుమంతరావు బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్





**బీబీనగర్ నవంబర్ 23, ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ ఎం హనుమంతరావు శనివారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్భంగా పిల్లలకు మెనూ ప్రకారం భోజనం అల్పాహారం పెడుతున్నారా లేదో విద్యార్థు లను అడిగి తెలుసుకున్నారు. వంట గదిలో సరుకులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహం పరిసర ప్రాంతాలలో పరి శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులకు భోజనం అల్పాహారం అందించడంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. హాస్టల్ వార్డెన్లు తప్పనిసరిగా హాస్టల్లో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీధర్ పాల్గొన్నారు.

# నల్గొండ ఎన్జీ కళాశాల మైదానంలో మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనం







**ముఖ్యఅతిథిగా హాజరైన ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ**

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 23**

నల్గొండ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి జ్యోతిరావు పూలే విగ్రహానికి బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు డప్పు కొట్టి ర్యాలీలో పాల్గొన్న నకరికల్లు ఎమ్మెల్యే వేముల వీరేశం క్లాక్ టవర్ నుండి ఎన్జీ కాలేజీ వరకు భారీ ర్యాలీతెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మాత్యులు దామోదరం రాజనర్సింహ మాట్లాడుతూఏ బి సి డి వర్గీకరణ చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ దేనని తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మాత్యులు దామోదరం రాజనర్సింహ అన్నారు. శనివారం స్థానిక కాలేజ్ మైదానంలో జరిగిన మాదిగ, ఉప కులాల ఆత్మీయ సమ్మేళనం నకరికల్లు శాసనసభ్యులు వేముల వీరేశం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మాదిగల పక్షపాతిగా ఉంటుందని పేర్కొన్నారు. ముందు నుంచి ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని జాతీయ నాయకత్వం నుంచి రాష్ట్ర నాయకత్వం వరకు ప్రకటించిన విషయం అందరికీ తెలిసిందన్నారు. వర్గీకరణతో ఎవరి హక్కులకు భంగం కలగదని, తండ్రి సంపాదించిన ఆస్తిలో వాటాలు పంచుకోవడమే తప్ప మరొకటి కాదన్నారు. డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి వర్గీకరణ అని పేర్కొన్నారు. ఆగస్టు 1న సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన మరుక్షణమే శాసనసభ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు అందులో భాగంగానే మంత్రివర్గ ఉప సంఘం నియమించి, అనంతరం సంఘం సూచన మేరకు ఏక వ్యక్తి కమిషన్ నియమించాలని తెలిపారు డిసెంబర్ 14 వరకు మాదిగ మాదిగ ఉప కులాల ప్రజలు ఎవరికి ఎలాంటి అభిప్రాయాలు ఉన్న వాటిని లిఖిత పూర్వకంగా అందజేయాలని పేర్కొన్నారు. అనంతరం కమిషన్ ప్రత్యేక నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి సమర్పిస్తుందన్నారు ఆ నివేదిక ఆధారంగానే ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు చట్టం తీసుకొస్తుందన్నారు. మాదిగలు చేసే న్యాయబద్ధ పోరాటానికి కాంగ్రెస్ పార్టీ ఇతర సామాజిక వర్గాలు పూర్తిగా అండ దండలు ఉన్నాయని పేర్కొన్నారు. మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీ ఉద్యమానికి అండగా ఉండే ఉద్యమం నడిపించాలన్నారు. ఆ పోరాట ఫలితమే సుప్రీంకోర్టు తీర్పని పేర్కొన్నారు. తీర్పు ఆధారంగా కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణ చట్టాన్ని అమలులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో ప్రకటించినట్లుగా వర్గీకరణ కట్టుబడి ఉందన్నారు, కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేసేలా పార్టీపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం , ఎంఆర్పి ఎస్. రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ సామాజిక న్యాయం బాటలోని మాదిగలు ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని కృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏళ్లు నడిపించారని అన్నారు. కేవలం నాలుగేళ్ల వర్గీకరణ అమలుకాలంలో తాను ఉద్యోగం సంపాదించాలని , దాని ఫలితంగానే వందేళ్ళ చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ గా ఎదిగానన్నారు. గతంలో చుండూరు కారంచేడు మారన్నకాడలో మాదిగలపై జరిగిన దాడికి నిరసనగా మాలలు దేశస్థాయిలో ఉద్యమాన్ని నిర్మించిన సంగతి మాదిగలు మర్చిపోరు అన్నారు. విశ్వాసంతోని మాలపట్ల గౌరవంతో ఉన్నామని తెలిపారు. ఒకే ఇంటి బిడ్డలమైన అన్నదమ్ములుగా మన ఆస్తి పంపకాలు పంచుకోవడంలోనే సామాజిక న్యాయం ఉందన్నారు. ప్రతి మాల సోదరుడు క్రృష్ణ మాదిగ విద్యార్వాతలపై విడ్డూరంగా ఉందన్నారు..తామే జ్ఞానవంతులమని ప్రకటించుకున్న మాల సోదరులు ఎస్సీ వర్గీకరణ పై దేశంలో ఏ ఒక్కరిని ఎందుకు ఒప్పించలేక పోయారని ప్రశ్నించారు. దేశంలో ఈ సంఘం



కూడా లక్ష్యసాధన పూర్తయ్యే వరకు కొనసాగలేదని కేవలం ఎమ్మార్పీఎస్ మాత్రమే 30ఏళ్లుగా కొనసాగిందన్నారు. ఉద్యమం పట్ల కమిట్మెంట్ కలిగిన సామాజిక ఉద్యమ నాయకుడు కృష్ణ మాదిగ సారథ్యంలో నే పోరాటం సాధ్యమైందని అన్నారు.. ఈ సమ్మేళనంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు ప్రభుత్వ వైపు అడ్డూరి లక్ష్మణ్ ఎమ్మెల్యేలు వేముల వీరేశం మందుల సామెల్ అడ్డూరి లక్ష్మణ్ కాలే యాదయ్య మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామ్యూల్, ప్రభుత్వ విప్ లక్ష్మణ్, ఎమ్మెల్యేలు యాదయ్య జిల్లా నాయకులు బొర్ర సుధాకర్, కొండేటి మల్లయ్య నాగారం అంజయ్య, చింతలపాటి చిన్న శ్రీరాములు, ప్రొఫెసర్ జి మల్లేశం లు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని పెద్ద గడియారం నుంచి డిగ్రీ కాలేజీ వరకు పెద్ద ఎత్తున నిర్వహించారు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ. మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు ప్రభుత్వ విప్ అడ్డూరి లక్ష్మణ్, ఎమ్మెల్యేలు వేముల వీరేశం , మందుల సామ్యూల్, అడ్డూరి లక్ష్మణ్, కాలే యాదయ్య, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ర్యాలీలో బయలుదేరగా వారికి ముందుగా వేలాది డపుల దరువులు, కోలాటం వేస్తూ, పట్టణ పురవీధులు దద్దరిల్లేలా నినాదాలు ఇస్తూ ర్యాలీ నిర్వహించారు. సమ్మేళనం కార్యక్రమానికి నిర్వాహకులు సుమారు పదివేల మంది అంచనా వేశారు కానీ 20వేల మంది గా మాదిగలు హాజరై పట్టణంలో మరొకసారి మాదిగల సత్తాను నిరూపించారు.

# రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇస్తేనే మునుగోడు అభివృద్ధి

...కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వెంకటంపేట బాలయ్య

మర్రిగూడ,23నవంబర్,ప్రభాతవార్త: ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇస్తేనే మునుగోడు నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్డులో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం వివక్షతతో మునుగోడు నియోజకవర్గం నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు. ఈ ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తాడని నమ్మకంతో రాజగోపాల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కూడా రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవిని కేటాయిస్తే మునుగోడు నియోజకవర్గానికి న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ ప్రాంతంలో శివన్నగూడెం, లక్ష్మాపురం సాగునీటి ప్రాజెక్టులతో పాటు ఔటర్ రింగురోడ్డు కూడా పూర్తి చేయాల్సిన అవసం ఉందని ఈ నేపథ్యంలో రాజగోపాల్‌రెడ్డికి మంత్రి




పదవి ఇస్తే పనులు ముమ్మరంగా జరుగుతాయని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుక్కడపు ముత్యాలుగౌడ్, ఎలిమినేటి సత్తిరెడ్డి, కోడాల అల్వాల్‌రెడ్డి, పొనుగోటి శేఖర్, మారగోని మల్లేష్, కాస దేవేందర్, మహ్మద్ యూసుఫ్, మహిళా నాయకురాలు తిరుమని అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జెండాలతో అంతిమ వీడ్కోలు పలికిన కార్యకర్తలు

మర్రిగూడ,23నవంబర్,ప్రభాతవార్త: గత రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన మర్రిగూడ తిరుగండ్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఉడుతల చంద్రశేఖర్ అంజయ్య గౌడ్ మృతి చెందారు. శనివారం ఆయన అంత్యక్రియలకు పార్టీలకు అతీతంగా తుది వీడ్కోలుకు పాల్గొన్నారు. బంధు మిత్రులు, సన్నిహితులే కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రత్యేకంగా పాల్గొని ఆయన శాశ్వత చిరునామా గుర్తింపుగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తిగా, కార్యకర్తగా, ప్రజాప్రతినిధిగా గుర్తించి 47 ఏళ్ల పైబడి కాంగ్రెస్ కార్యకర్తగా గుర్తించిన గ్రామస్తులు, మండల, జిల్లాకు సంబందించిన నాయకులు కాంగ్రెస్ పార్టీ జెండాలను ఆయన మృతదేహంపై కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. అయితే ఎన్నో సంవత్సరాలుగా ఏ పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తూ గ్రామంలో పార్టీ కార్యకర్తగా, నాయకుడిగా, ప్రజా ప్రతినిధిగా



కొనసాగుతూ అందరి అభిమానాన్ని చూరగొన్న అంజయ్య మృతిపట్ల ప్రతి ఒక్కరూ సంతాపం ప్రకటిస్తూ నివాళు లర్పించారు. కాంగ్రెస్‌పార్టీ తన జీవిత తుది నిర్ణయమని భావించిన అంజయ్య మృత దేహానికి నివాళు లర్పించడం కానీ, కనీసం ఆర్థిక సహాయం చేయడంగానీ ,బిసి నేతగా గుర్తించక పోవడం ,అదేవిధంగా బడుగు బలహీన నేతగా ఉత్తల అంజయ్య గౌడ్‌కు ఎలాంటి ఆర్థిక సహాయం అందించకపోవడంపట్ల మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిపై నిరసనగా గ్రామ, మండల ,జిల్లా నాయకుల అసంతృప్తి కొనమెరుపు.



మునుగోడు వార్త

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

చండూరు రూరల్,23నవంబర్,ప్రభాతవార్త:



మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో చామలపల్లి గ్రామానికి చెందిన కాటం చందనకు మంజూరు అయిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు రాచమల్ల మణిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుండెల ప్రతాప, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్టెకోల రామేశ్వర్‌రావు, మేక పాపిరెడ్డి, కాటం రవిగౌడ్, మేక రాజవర్ధన్‌రెడ్డి, నేర్లకంటి గోపాల్, గిరి మల్లయ్య, నేర్లకంటి రవి, పెందోట గణేష్, అలిశెట్టి కొండల్, కంచరకుంట్ల సత్తయ్య, కంచరకుంట్ల మల్లిఖార్జున్, ముదిగొండ కృష్ణయ్య, చలమల్ల రాంరెడ్డి, రాసాల శ్రీను, రాసాల రాము, నాంపల్లి రమేష్, గిరి, శేఖర్, గణమోని చంద్రమౌళి, ఆవుల యాలాద్రి, కలకొండ రాచకొండ సత్తయ్య, రాచకొండ మోహనాచారి, రామాచారి, నాంపల్లి యాదయ్య, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## శివన్నగూడెం రిజర్వాయర్ పనులు అడ్డగింత

...పూర్తి స్థాయిలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇవ్వాలి

...ప్లాట్ కేటాయించి డబుల్ బెడ్‌రూం ఇల్లు కేటాయించాలి

...నర్సి రెడ్డిగూడెం భూ నిర్వాసితులు



**మర్రిగూడ,23నవంబర్,ప్రభాతవార్త:** డిండి ఎత్తిపోతల్లో భాగంగా నిర్మిస్తున్న చర్లగూడెం రిజర్వాయర్ పనులను శనివారం రోజు నర్సిరెడ్డిగూడెం భూ నిర్వాసితులు అడ్డుకున్నారు. తమకు పూర్తిస్థాయిలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇచ్చి ప్లాట్ కేటాయించి డబుల్ బెడ్‌రూం ఇల్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ప్రాజెక్టు పనులను అడ్డుకున్న విషయం తెలుసుకున్న మర్రిగూడ ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని భూ నిర్వాసితులతో మాట్లాడి ,సోమవారం రోజు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సంబంధిత అధికారులతో మాట్లాడి ప్లాట్ ఇచ్చేవిధంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో భూనిర్వాసితులు శాంతించి ,ప్రాజెక్టు పనులకు అడ్డుతొలగి, సజావుగా పనులు జరగనిచ్చారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ జన్మదిన వేడుకలు

**డిండి, నవంబర్ 23, ప్రభాతవార్త** దేవరకొండ మాజీ శాసన సభ్యులు, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ గారి పుట్టినరోజు వేడుకలు దిండి మండలం కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ గిరమోని శ్రీను, బల్ముల తిరుపతయ్య , మునగపాటి శ్రీ ను, శ్రీశైలం ,బాసిత్ రషీద్ ,లాలు ఐలేష్ చారి పీర్, ఏసూబ్ , వెంకట్ రాం తది తరులు పాల్గొన్నారు.

## మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనానికి తరలిన జనం

కట్టంగూర్, నవంబర్ 23, ప్రభాతవార్త



రాజ్యాంగాన్ని కాపాడుదాం అని నల్గొండలో నిర్వహించే మాల మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ ముడుసు బిక్షపతి, కట్టంగూర్ మండల కన్వీనర్ గండమల్ల అంతయ్య, మండల కో కన్వీనర్ రేఖల భిక్షంల ఆధ్వర్యంలో మండలం నుండి భారీ గా మాల సంఘం వారు తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో కురుమర్తి గ్రామ కన్వీనర్ దార చంద్రయ్య, అవుట మురళీ, నామ సైదులు, గుల్లి నరేష్, యనమల్ల జయ శంకర్, కురిమిల్ల వేణు, గుల్లి అశోక్, మక్క సైదులు, గోలి శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ జన్మదిన వేడుకలు

పెద్ద అడిశర్లపల్లి 23నవంబర్ ప్రభాతవార్త:



బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీందర్ కుమార్ జన్మదిన వేడుకలను ఉమ్మడి పీఏ పల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు యెల్బూరి వల్లపు రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, అనంతరం కేక్ కట్ చేసి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు, మండలం లోని బిఆర్ఎస్ కార్యకర్తలు ఒకరికొకరు స్వీట్లు తినిపించు కుంటూ సంబరాలు చేసుకున్నారు, ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి మహేందర్, మాద సుధాకర్ గౌడ్, గోలి యాదగిరి, వంగాల కృష్ణారెడ్డి, కర్నాటి రవికుమార్, రమవల్లివెంకటయ్య, ఎన్. వెంకటయ్య, కృష్ణయ్య, పేర్ల రవి, నాగేంద్రబాబు, అనిల్, ధర్మపురం కోటేష్, రాంబాబు, జనార్ధన్, బిక్షం, శేఖర్, సైదయ్య, పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మీయ సమ్మేళనం కు తరలి వెళ్లిన అనుముల మండల మాదిగలు

హాలియా, ప్రభాత వార్త, నవంబర్ 23: ఎస్సీ వర్గీకరణ అమలు కోసం నల్లగొండ జిల్లా కేంద్రంలో శనివారం జరిగే మాదిగల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేసేందుకు అనుముల మండలం నుండి మాదిగలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా హాలియాలో ర్యాలీ నిర్వహించి నినాదాలు చేసుకుంటూ నల్గొండకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాదిగల ఆత్మీయ సమ్మేళనం నాగార్జునసాగర్ నియోజకవర్గ సమన్వయకర్త నకిరేకంటి సైదులు మాదిగ, యడవెల్లి సోమశేఖర్ మాదిగ, మందా సైదులు రావు గౌతమ్, బూడిద విజయ్ మాదిగ, యడవెల్లి రాంబాబు మాదిగ,, ఊరె వెంకన్న మాదిగ, గార్లపాటి చిన్న శేఖర్ మాదిగ, నకిరేకంటి లక్ష్మయ్య మాదిగ, కొండ కొండలు మాదిగ, సింగారం మారయ్య, కనకరాజు కొండలు మాదిగ, బచ్చలకూర లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.






# రైతులను పూర్తిగా మోసం చేసిన ముఖ్యమంత్రి

### పరిపాలన చేతకాకపోతే కేసీఆర్‌ను చూసి నేర్చుకో

### – మాజీ శాసన సభ్యులు చిరుమర్తి

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే వివరాలకు ధాన్యం సేకరించిన వివరాలకు పొంతన లేకుండా ఉందని, తప్పుడు అంచనాలతో ప్రజలను, రైతులను మోసం చేస్తున్నారని నకిరేకల్ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ దళారుల చేతుల్లో రైతులు పూర్తిగా మోసపోతున్నారని ,అసలు సన్నాలకు కళ్ళాలు చేయలేదు,దొడ్డు రకాలు పూర్తిగా పండలేదని అది కూడా కేవలం కాలువల ప్రాంతాల్లో కూడా పంటకు పూర్తిగా నీరివ్వక తగ్గిన దిగుబడి రైతులకు పెనుభారంగా మారిందని అన్నారు.రైతులకు భరోసా కొరవడడం తోనే ఇంతటి పరిస్థితి దాపురించిందని, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే కొనుగోళ్ళు తగ్గడం జరిగిందని, ధాన్యం దళారులు మిల్లర్ల చేతుల్లోకి వెళ్ళిందని అన్నారు.ప్రభుత్వంపై నమ్మకం లేకనే ధాన్యం మిల్లర్లకు అమ్ముకుని నష్టపోయిన రైతుల పట్ల బిఆర్ఎస్ సానుభూతి తెలుపుతుందని అన్నారు.అధికారంలోకి రాగానే రైతులకు బోనస్ ఇస్తానని హామీ ఇచ్చి బోగస్ గా మార్చిన ఘనత ముఖ్యమంత్రిదేనని అన్నారు.ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం ప్రకారం బోనస్ ఇచ్చారా అని ప్రశ్నించిన చిరుమర్తిమిగతా ధాన్యాన్ని ఎందుకు కొనుగోలు చేయలేదు అని అన్నారు.తూతూ మంత్రాగానే ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో పూర్తి వసతులు ఏర్పాటు చేయకపోవడంతో పాట్లు పడిన రైతులు తమ ఆవేదనను ఎన్నోమార్లు మీడియా ముందే వెలిబుచ్చారని గుర్తు చేశారు.7 లక్షలు మెట్రిక్ టన్నులు కాదు కేవలం 1.60లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించి అంచాలను మించిన ప్రభుత్వం, నిర్లక్ష్యం, అసమర్థత, ప్రణాళిక లేకుండా యాక్షన్ ప్లాన్ లేకుండా సాగడం వల్లనే పరిస్థితులు విషమించాయని అన్నారు.



ప్రభుత్వం వెంటనే రెండు రకాల ధాన్యంకు బోనస్ అందిం చాలని, మిల్లర్లు కొన్నవాటికి కూడా బోనస్ అందించాలని డిమాండ్ చేశారు.విపరీతంగా పెరిగిన ఎరువుల ధరలు రైతులకు గుది బండగా మారినాయని,గత ప్రభుత్వ హయాంలో ఉన్న ధరలు అందరికీ అందుబాటులో ఉండేవని, వాటికి అనువుగా దిగుబడి పెరగలేదని అన్నారు.రైతులను మోసం చేస్తూ వారికి రైతు సంబరాల పేరుతో చేస్తున్న మోసాన్ని రైతులు గమనిస్తున్నారని అన్నారు.రైతు రుణమాఫీ, రైతు భరోసా, వడ్లపై బోనస్, ఇచ్చిన హామీలను నేరవేర్చకపోవడంపై సంబరాలు నిర్వహిస్తున్నారా అని ఎద్దేవా చేశారు.పని విధానం బాగలేకనే రైతుల సంబరాలలో రైతులు లేరని, మహిళా సంఘాలతో నిర్వహించిన సంబరాలలో ముఖ్యమంత్రి మాటలు వినలేకనే ఎవరూ హాజరు కావడం లేదని అన్నారు.తన పాలనలో లోపాలు బయట పడకుండా ఉండాలని అసభ్య కరపమైన మాటలను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తూ అందరిదృష్టిని మరల్చుడానికి యత్నాలు.నీ సొంత గ్రామంలోనే ఒక మాజి సర్పంచ్ ఆత్మహత్యకు కారణమైన రేవంత్ రెడ్డి రాష్ట్రానికి ఏవిధంగా సేవలందిస్తారని ప్రశ్నించారు.ఏ మాత్రం నైతిక విలువలు ఉన్నా వెంటనే రాజీనామా చేసి మళ్ళ ప్రజల్లోకి రావాలని సవాల్ చేశారు.కుటుంబ సభ్యుల శ్రేయస్సే కానీ రాష్ట్ర ప్రజల శ్రేయస్సును ఏమాత్రం పట్టించుకోని ముఖ్యమంత్రిగా చరిత్రకెక్కిన గొప్ప ముఖ్యమంత్రి అన్ని అన్నారు. మోసపోయి గోస పడుతున్నతెలంగాణ రైతులు, ప్రజలుఒట్లు కాదు పనులు చేయాలని బూతుల ముఖ్యమంత్రి, రోత ముఖ్యమంత్రి అని విమర్శి స్తున్న ప్రజలు కీలెరిగి వాత పెట్టేందుకు సన్నద్ధమవుతున్న ప్రజలువిత్తనాలు, ఎరువుల ధరలు తగ్గించాలి విత్తనాలను అందుబాటులో ఉంచాలి కేసీఆర్‌ను చూసి ప్రజా పాలన నేర్చుకోవాలి రేవంత్ అంటేనే కల్తీ అందుకే విత్తనాలు కూడా కల్తీ కేసీఆర్, కేటీఆర్‌లను విమర్శించడం, పరుష పదజాలం వాడడం మాను కోవాలని హితవు పలికారు.తాను వాడు తున్న భాషనే ప్రజలు తనపై వాడుతున్నారని, ఎక్కడికి వెళ్ళినా రేవంత్ భాషలోనే రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, యానాల అశోక్ రెడ్డి, కొండూరు శంకర్, రాజిరెడ్డి, కర్నాటి ఉపేందర్, పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, కమ్మంపాటి వెంకటయ్య,దుబ్బాక శ్రీధర్, కోఆప్షన్ సభ్యులు వాజిద్ అలీ, మాజి సర్పంచ్ సైదులు, వడ్డెపల్లి నాగరాజు, జాని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్య సాయి జన్మదిన వేడుకలు

*చిట్యాల, నవంబర్ 23, ప్రభాతవార్త*



శ్రీ సత్య సాయిబాబా 99 వ జన్మదిన వేడుకలను స్థానిక సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సత్యసాయి చిత్రపటానికి పూలమాలలు వేసి పాలకులకు పాలాభిషేకం చేశారు. ఉదయాన్నే నగర సంకీర్తన నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేదలకు నిత్యవసర వస్తువులు దుప్పట్లను పంపిణీ చేశారు. చందా వెంకటేశ్వర్లు, నాగలక్ష్మి, వేలిపల్లి వెంకటేశ్వర్లు, పద్మ, మేడిశెట్టి ఝాన్సీ,రవీందర్, విజయ, నాగమణి, పద్మ, చక్రమ్మ, జనమ్మ, వెంకటేశ్వర్లు, అంజయ్య, జనార్దన్ తదితరులు ఉన్నారు.

## మాలాధరులకు మహా అన్నప్రసాద వితరణ

*నార్కట్‌పల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త*

ప్రతిరోజు నార్కట్‌పల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆంజనేయ స్వామి, అయ్యప్ప మాలాధరులకు పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న భిక్ష , మహాఅన్నప్రసాద వితరణ కార్యక్రమంలో 200 పైచిలుకు మాలాధరులు, భక్తులకు నిర్వహిస్తున్నారు.కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామ మాజి ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి కుమారుని జన్మదినం సందర్భంగా అయ్యప్ప, ఆంజనేయ మాలాధరులకు అన్నప్రసాదం గురుస్వామి మట్టిపల్లి యాదగిరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాలాధరులు వారి కుమారుని ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.నిత్యం దాతల సహకారంతో జరుగుతున్న అన్నదాన కార్యక్రమానికి తమ వంతు



సహాయ సహకారాలను అందిస్తున్న దాతలు, వారి కుటుంబ సభ్యులు సుభిక్షంగా ఉండాలని అదే విధంగా ఇంతటి కార్యక్రమానికి వివిధ రూపాలుగా సహకరిస్తున్న గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని గురుస్వామి మరియు మాలాధరులు కోరుకున్నారు.కార్యక్రమంలో చిక్కుళ్ళ శివ, కిట్టు, మధుసుధన్ రెడ్డి, దోసపాటి ప్రసాద్, విష్ణుమూర్తి, ఐతరాజు రమేష్, వీసం బాలరాజు, నాగరాజు, బండారు రమేష్, పసునూరి పాండురంగయ్య , సంతోష్ స్వామి, గురిజ రామచంద్రు స్వామి, నాగరాజు స్వామి, మహేందర్ రెడ్డి స్వామి, వెంకన్న స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగవైభవంగా కార్తీక మాసోత్సవాలు

*నార్కట్‌పల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త*



కార్తీక మాసం సందర్భంగా పట్టణ కేంద్రంలోని బస్టాండ్ వెనుకగల శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భకి శ్రద్ధలతో కార్తీక మాసోత్సవాలను నిర్వహిస్తున్నారు.కార్యక్రమాలలో భాగంగా శనివారం ఆలయంలో పరమశివునికి పంచామృతాభిషేకములు, ప్రత్యేక అలంకారాలు, అర్చనలు, సప్తహారతులు, ఆంజనేయస్వామికి ఆకుపూజ, వడమాల ధారణ ఆలయ అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ అర్చకత్వంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్ గౌడ్ దంపతులు, నిడిగొడం కళ్యాణి, జెరిపోతుల భరత్, మల్లెబోయిన శ్రవణ్, రాము, సంతోష్, జెరిపోతుల పద్మ, అర్ధం రాజేశ్వరి, దూదిమెట్ల స్రవంతి, రజిత, సుజాత, శైలజ, మంగ , మల్లమ్మ, కవిత, పద్మ, హేమ తదితర భక్తులు ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్తీక దపారాధన, పూజాది కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## వెంకట్‌రెడ్డికి నివాళులు అర్పించిన చిరుమర్తి లింగయ్య

**నార్కట్‌పల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త** మండలంలోని చెర్వుగట్టు ఆవాస గ్రామమైన గుమ్మలబావి గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి వెంకట్ రెడ్డి అనారోగ్యంతో మృతిచెందారు.ఆయన మరణం పట్ల సంతాపం వ్యక్తం చేశారు నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య.శనివారం ఆయన పార్థివ దేహానికి జిల్లా గ్రంధాలయ మాజి చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మాజి ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డిలతో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.నివాళులు అర్పించిన వారిలో బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, చెర్వుగట్టు మాజి సర్పంచ్ మల్గ బాలకృష్ణ, మాజి ఎంపిటిసి మేకల రాజిరెడ్డి, మాజి ఉపసర్పంచ్ దోనాల శంకర్ రెడ్డి, నాయకులు మోటె లక్ష్మణ్, కొమ్ము శంకర్, మేడి శంకర్, కొమ్ము అశోక్, చీర శంకర్, వల్లూరి చందు,చీర మధు తదితరులు ఉన్నారు.



## సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రోత్సాహం

**నార్కట్‌పల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త** మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఆంజనేయ స్వామి దేవాలయానికి చెందిన శ్రీ శివరామ భక్తాంజనేయ భజన బృందం సభ్యులకు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుళ్ళ శివ రూ.5000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సాగర్ల సైదులు, కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ రేగట్టె నారాయణ రెడ్డి లు కూడా వారికి చెరో రూ.5000/- రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భజన బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలను ఎల్లవేళలా ప్రోత్సహిస్తానని అన్నారు.కార్యక్రమంలో సార మల్లేష్, వడ్డేపల్లి నగేష్, చంద రాంబాబు, చిక్కుళ్ళ మహేష్, శివరామ హక్తాంజనేయ భజన బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ సమావేశాలకు తరలిన నాయకులు

**నార్కట్‌పల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త** నల్లగొడం జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం పిలుపుమేరకు ఏర్పాటు చేసిన మాదిగ, మాదిగ ఉపకులాల సదస్సుకు మండల నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్ళారు.కుల పెద్మనిషి లింగాల రాములు తదితర నాయకుల ఆధ్వర్యంలో అత్యదిక సంఖ్యలో ఆయా సంఘాల నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళారు.



# నల్లగొండలో ఘనంగా మాలల ఆత్మీయ సమ్మేళనం

మాలల సింహ గర్జన బహిరంగ సభ ఎవరికీ వ్యతిరేకం కాదు

మాలల అస్తిత్వం, ఆత్మగౌరవం కోసం మాలలను ఐక్యం చేయడం కోసమే

30 లక్షల మంది మాలలు ఈ సభకు తరలివచ్చి హైదరాబాద్ నగరాన్ని నీలిమయంగా మార్చాలి

సుప్రీం కోర్టు మార్గదర్శకాలను తూచ తప్పకుండా పాటించి వర్గీకరణ చేస్తే మాలలు అడ్డుకోరు

మాలలు అడ్డుకుంటే వర్గీకరణ ఆగేది కాదు

ఇది ఉద్దేశపూర్వకంగా ఆర్ఎస్ఎస్ చేసే కుట్రే

బెల్లంపల్లి ఎమ్మెల్యే జి.వినోద్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు







**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 23** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా డిసెంబర్ 1న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే మాలల సింహ గర్జన సభకు సన్నాహకంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నల్లగొండ జిల్లా చైర్మన్ లకుమల్ల మధు బాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వారీగా మాలలు భారీగా తరలి వచ్చారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే జి.వినోద్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే. ఆర్.నాగ రాజు, ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి రాష్ట్ర చైర్మన్ చెన్న య్యఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని భాస్కర్ టాకీస్ వద్ద గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఓపెన్ టాప్ జీపులో లో నల్లగొండలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ మాలల సింహ గర్జన బహిరంగ సభ ఎవరికీ వ్యతిరేకం కాదని, మాలల అస్తిత్వం, ఆత్మగౌరవం క్నోస, మాలలను ఐక్యం చేయడం కోసమే సభ అని తెలిపారు. 30 లక్షల మంది మాలలు ఈ సభకు తరలివచ్చి హైదరాబాద్ నగరాన్ని నీలిమయంగా మార్చాలని పిలుపునిచ్చారు. సుప్రీం కోర్టు మార్గదర్శకాలను తూచ తప్పకుండా పాటించి వర్గీకరణ చేస్తే మాలలు అడ్డుకోరుని, మాలలు అడ్డుకుంటే వర్గీకరణ ఆగేది కాదుని స్పష్టం చేశారు. ఇది ఉద్దేశపూర్వకంగా ఆర్ఎస్ఎస్ చేసే కుట్రే నని ఆరోపించారు. మాలల పై ఏ పార్టీ కుట్ర చేసిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర చైర్మన్ జి. చెన్నయ్య, కో చైర్మన్లు తాళ్ళపల్లి రవి, మేక వెంకన్న, బూర్గుల వెంకటేశ్వర్లు, చెరుకు రాం చందర్, డా. మంచాల లింగస్వామి, గోపోజు రమేష్ లు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా డిసెంబర్ 1న హైదరాబాద్ చేపట్టిన సభకు మాలలు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ పై బిజెపి కుట్రను తిప్పి కొట్టాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ కుట్ర చేసి మాలలపై కొంతమంది మాదిగ నాయకులతో విషం కక్కిస్తుందని ఆరోపించారు.దాని తిప్పి కొట్టాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కో చైర్మన్ లు మంత్రి నర్సిం‌హయ్య, చెన్నకేశవులు, నాను, గాజుల పున్నమ్మ, నాయకులు జిల్లా కోచైర్మన్లు చింతపల్లి బాలకృష్ణ, అద్దంకి రవీందర్, సంద యాదగిరి, నామచక్రవర్తి, అంగారాజు స్వర్ణలత, పేయ్యాల గీత, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్నమల్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో గురుకుల పాఠశాలకే పెద్ద పీఠ





## విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**పెద్ద అడిశర్లపల్లి (దేవరకొండ)23నవంబర్ ప్రభాతవార్త:** దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని కస్తూర్బా గాంధీ విద్యాలయ ఉన్నత పాఠశాల వసతి గృహాన్ని శనివారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించడం జరిగింది, ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల హాస్టల్లోన్ని తరగతి గదుల నిర్వహణ, త్రాగునీటి సౌకర్యం, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత, పాఠశాలలోని,మౌలిక సదుపాయాలు, చెత్త, మరుగుదొడ్ల, నిర్వహణ, సిజనల్ జ్వరాలు,తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు,విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు . సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ పరిసర పరిశుభ్రత పాటించాలన్నారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం గురుకుల పాఠశాలకు అధిక ప్రాధాన్యిస్తుందని తెలిపారు. సంక్షేమ గురుకులాలు, వసతి గృహాల్లోని విద్యార్థులకు మెరుగైన పౌష్టికాహారం కోసం డైట్ ఛార్జీలు, వ్యక్తిగత పరిశుభ్రత కోసం కాస్మెటిక్ ఛార్జీలను 40శాతం మేర ప్రభుత్వం పెంచింది అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు,మాజి మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్,యువ నాయకులు బాబు రామ్ నాయక్,సుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక తనిఖీకి సహకరించాలి

*కట్టంగూర్, నవంబర్ 23, ప్రభాతవార్త*

మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో జరిగే 14వ విడత సామాజిక తనిఖీకి ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది సహకరించాలని ఎంపీడీవో పెరమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక యంపిడిఓ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసేందుకు కార్యక్రమలో భాగంగా సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ రిసోర్స్ పర్సన్ రాఘవులు, పంచాయతీ కార్యదర్శులు వడ్లకొండ అశోక్ గౌడ్, జయసుధ, రేణుక, ఎపిఓ కె.రాం మోహన్, ఈ.జీ.యస్, సిబ్బంది, ఈ.సి.సి.ఓలు, డి.ఆర్.పి.లు పాల్గొన్నారు.



# దేవరకొండలో 200 పడకల ప్రభుత్వ ఆసుపత్రి స్థల పరిశీలన

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



**పెద్ద అడిశర్లపల్లి దేవరకొండ 23నవంబర్ ప్రభాతవార్త:** దేవరకొండ పట్టణంలో ఏరియా ఆసుపత్రిలో వంద పడకల ఆసుపత్రి నుంచి 200 పడకల ఆసుపత్రిగా ప్రభుత్వం మంజూరు చేయడంతో శనివారం నాడు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించడం జరిగింది,వారితో పాటు మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు,మాజి మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్, ఆర్డిఓ రమణా రెడ్డి,తహసీల్దార్ సంతోష్ కిరణ్,యువ నాయకులు బాబు రామ్ నాయక్,సుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో తెలంగాణ కూడా బిజెపిదే

...శివర్ల రమేష్ యాదవ్



**చింతపల్లి,23నవంబర్,ప్రభాతవార్త:** భవిష్యత్తులో తెలంగాణ కూడా బిజెపిదే విజయం అని బిజెపి చింతపల్లి మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో ఆయన ఆధ్వర్యంలో శనివారం మహారాష్ట్రలో బిజెపి గెలుపును కాంక్షిస్తూ బాణాసంచా కాలుస్తూ సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలను అక్కడి ప్రజలు తిప్పికొట్టారని ,నరేంద్రమోడీ పాలనకు మద్దతు పలుకుతూ కాషాయపు జెండా రెపరెపలాండించారన్నారు.భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడి నరేంద్రమోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వారన్నారు. మహారాష్ట్ర బిజెపి విజయోత్సవం సందర్భంగా చింతపల్లి మండల ప్రజలకు,బిజెపి కార్యకర్తలు,నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు,కుకుడపు రామకృష్ణ,సముద్రాల నగేష్,వెన్నం శేఖర్,మసని సైదులు , బొడ్డు మహేష్, వడ్లకొండ వెంకటేష్,కుందేళ్ల చెన్నయ్య, గజ్జె అభినవ్,మోర వెంకటరమణ,శివకుమార్, లక్ష్మణ్,రాపర్తి సతీష్,అనిల్ యాదవ్, ప్రభాస్,శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రవీంద్రకుమార్ జన్మదిన వేడుకలు

**చింతపల్లి,23నవంబర్,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజి శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ జన్మదిన వేడుకలు చింతపల్లి మండల కేంద్రంలో ప్రముఖ వ్యాపారవేత్త ,బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు వెంకట్ రాములు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత కేక్ కట్ చేసి బాణా సంచా కాలుస్తూ, స్వీట్స్ పంచుతూ జన్మదిన వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాటా ్లడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,బంజారా ముద్దుబిడ్డ ,నిస్వార్థ పరుడు నిత్యం ప్రజల్లో ఉండే సేవకులు దేవరకొండ మాజి ఎమ్మెల్యే రవీద్ర కుమార్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో గండికోట ఇద్దయ్య, రమేష్, రాజశేఖర్, శేఖర్,మున్నా, బ్రహ్మం,అజయ్,అంజి, కుమార్,తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులను అన్ని రంగాలలో ప్రోత్సహించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే. గంగాధర్

**భువనగిరి రూరల్ నవంబర్ 23 ప్రభాతవార్త:**

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో స్త్రీ పురుష దివ్యాంగులకు రన్నింగ్, చెస్, క్యారమ్స్, షాట్ పుట్ మొదలైన ఆటల పోటీలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ కె గంగాధర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దివ్యాంగులను అన్ని రంగాలలో ప్రోత్సహించాలని, గత ఒలంపిక్స్ లో పాల్గొని స్వర్ణ పథకాలు సాధించిన విషయాన్ని ఆదర్శంగా తీసుకోవాలని 2028 సంవత్సరలో జరిగే ఒలంపిక్స్ లో కూడా పాల్గొని జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయికి, జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయికి వెళ్లి స్వర్ణ పథకాలు సాధించే స్థాయికి చేరుకోవాలని, ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడలో పాల్గొంటూ మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నర్సింగరావు, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ధనుంజయ, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పాపి రెడ్డి, సిడిపిఓ ఏస్ శైలజ, ప్రభుత్వ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు రవికుమార్, జిల్లా సంక్షేమ కార్యాలయ సూపరెన్టెంట్ జీ.శశికళ, దివ్యాంగ సంఘాల కమిటీ మెంబర్లు, జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది, పీఈటీ లు పాల్గొన్నారు.




## నాణ్యమైన భోజనం అందించడంలో ప్రభుత్వం విఫలం : మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

**భువనగిరి రూరల్ నవంబర్ 23 ప్రభాతవార్త :**

జిల్లా కేంద్రంలోని గురుకుల హాస్టల్ ను శనివారం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులతో కలిసి సందర్శించారు. వంటగది పరిశుభ్రంగా లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ విద్య, భోజనం సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని సంబంధిత అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు కొల్పుల అమరేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు ఏవి కిరణ్, జనగాం పాండు, మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేష్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, ఎండి అజీమ్ వుద్దీన్, తాడూరి బిక్షపతి, స్నూర్వగా సుభాష్ పెంట నితిన్ నాగులు కాలేరు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్ఎస్ఎన్ పరిశ్రమ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్

**బీబీనగర్ నవంబర్ 23, ప్రభాత వార్త:**

ఎమ్ ఎస్ ఎన్ పరిశ్రమ మెగా నిర్వహించడం అభినందనీయమని సీఐ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్ గుప్తా లు అన్నారు. మండల కేంద్రంలోని సంజీవయ్య కాలనీ కమ్యూనిటీ హాల్ లో శనివారం స్థానిక ఎమ్ ఎస్ ఎన్ పరిశ్రమ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు ను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెల పేద బడుగు బలహీన వర్గాల కోసం మెడికల్ క్యాంపు నిర్వహించే ఆరోగ్యకరమైన జీవనానికి తోడుపడాల్సిందిగా పరిశ్రమ యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్, పంజాల శ్రీనివాస్ గౌడ్, సదానంద గౌడ్, ఉప్పలంచి శ్రీకాంత్, పొట్ట నరసింహ, బీజేవైఎం జిల్లా నాయకులు పొట్ట నవీన్ కుమార్ పరిశ్రమ జీఎం ప్రభాకర్ రెడ్డి, హెచ్ఆర్ వైస్ ప్రెసిడెంట్ కే ఎల్ ఎం మూర్తి, హెచ్ఆర్ బి వెంకటరెడ్డి, వివిధ ఆసుపత్రుల వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## కస్తూర్బా గాంధీ స్కూల్ ను సందర్శించిన ఎమ్మార్వో

**బొమ్మలరామారం నవంబర్ 23 ప్రభాతవార్త:**

మండలంలోని మల్యాల గ్రామ శివారులో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల స్కూలు శనివారం నాడు స్టానిక ఎమ్మార్వో శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేసి వంటగది గదులు తరగతి గదులను పరిశీలించి విద్యార్థులను వారి బాగోగులను తెలుసుకున్నారు విద్యార్థులకు ఎలాంటి సమస్యలు వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు ఈ కారిక్రమంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయలు పాలుగోన్నారు



## ఉపకార వేతనాలు రాక అంధకారంలో విద్యార్థుల భవిష్యత్తు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్య క్షకార్యదర్శి, శివ, రాజు

**భువనగిరి రూరల్ నవంబర్ 23 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగుతుందని, 6300 కోట్లు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి, చింతల శివ, లావుడియా రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . శనివారం భువనగిరి పట్టణంలోని వాతల్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా విద్యారంగాన్ని విస్మరించిందని, మూడు సంవత్సరాలుగా స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్స్మెంట్ రాక విద్యార్థులు అల్లాడిపోతున్నారని, ప్రభుత్వం హామీల విషయంలో విఫలమై అలసత్వం ప్రదర్శిస్తుందని, విద్యార్థులు రోడ్లపై నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికి ప్రభుత్వం స్పందించడం లేదనిఅన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలను ఫీజు రియంబర్స్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని కోరారు, లేనియెడల జిల్లాలో ఎక్కడికక్కడ మంత్రులను, ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శిఈర్ల రాహుల్, జిల్లా కమిటీ సభ్యులు భవాని శంకర్ ,నాయకులు మహేష్, ఆకృత్, శివాజీ, చందు, పూజిత, మేఘన, సంజన, భావుగా లక్ష్మి ,శివాని, ఉమ తదితరులు పాల్గొన్నారు.






## ఎయిమ్స్ లో యాంటీమైక్రోబయల్ అవేర్‌నెస్ వీక్

**బీబీనగర్ నవంబర్ 23, ప్రభాతవార్త:**



అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ ( ఎయిమ్స్) ప్రపంచ యాంటీ మైక్రోబయల్ అవేర్నెస్ వీక్ కార్యక్రమాన్ని నిర్వహించింది. నవంబర్ 18 నుంచి 23 వరకు జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు యాంటి బయోటిక్ థెరఫీకి సంబంధించి ప్రసంగించారు. వివిధరకాల విభాగాలకు చెందిన 75 మంది వరకు వైద్యాధికారులు యాంటి బయోటిక్ థెరపీ పై




తమతమ అనుభవాలను వివరించారు. నవంబర్ 23 నా జరిగిన ముగింపు కార్యక్రమంలో సుమారు 50 మంది వైద్యాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎయిమ్స్ మైక్రోబయాలజీ విభాగం రంగోలి పోటీలను నిర్వహించింది. యాంటీ మైక్రో బయల్ రెసిస్టన్స్ (ఏఎంఆర్) ముప్పునకు సంబంధించి అవగాహన పెంచడానికి ఈ కార్యక్రమం వైద్య విద్యార్థులకు మంచి వేదికను అందించింది. కార్యక్రమంలో ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా, ప్రొఫెసర్ డాక్టర్ రాహుల్ నారంగ్, డా. లక్ష్మి, డాక్టర్. ఆర్. శ్యామల, డాక్టర్. షీరిన్, డాక్టర్. సునీల్ కుమార్ చవాన్, డాక్టర్. రాజా. ఎస్, డా. రుద్రేష్ తమ విలువైన నైపుణ్యాన్ని పంచుకున్నారు.

# నల్లగొండ ఆత్మీయ సమ్మేళనానికి భారీగా తరలిన శ్రేణులు

మిర్యాలగూడ, నవంబర్ 23 ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణ అమలుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరుతూ శనివారం నల్లగొండ పట్టణంలో ఏర్పాటు చేసిన మాదిగలు మాదిగ ఉప కులాల ఆత్మీయ సమ్మేళనానికి మిర్యాలగూడ నుండి మాదిగలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా మాడ్గులపల్లి, వేములపల్లి, మిర్యాలగూడ మండలం,పట్టణం, దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల నుండి వచ్చిన వందలాది మంది పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంపు నుండిసుమారు 130 వాహనాల్లో ర్యాలీగా తరలివెళ్లారు. వర్గీకరణ సాధనే లక్ష్యంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్),నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో నియోజకవర్గంలోని భారీ సంఖ్యలో బయలుదేరారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులుమాదిగ మాట్లాడుతూ వర్గీకరణఅమలుతోనే తమ సామాజిక వర్గానికి న్యాయం జరుగుతుందని గ్రహించిన మాదిగలందరూ రాజకీయాలకతీతంగా



స్వచ్ఛందంగా తరలివచ్చి ఐక్యతనుచాటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పొలిట్‌బ్యూరో సభ్యులు దైద సత్యం, మాజీ కౌన్సిలర్ దైద సోమసుందర్, మాజీ సర్పంచులు తక్కెళ్లపల్లి శ్రీనివాస్, నూకపంగ విక్టోరియాశ్రీనివాస్, మాజీ ఎంపిటిసిలు సురేష్, వెంకటేశ్వర్లు, నాయకులు ఊర రామకృష్ణ, అకారపు గోపాల్, దైద సురేష్, విజజమూరు లలిత, సదానందం, నాగరత్నం, దైద శ్రీనివాస్,రవి, సురేష్, కిరణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలి

### -మండల వ్యవసాయాధికారి సైదానాయక్

మిర్యాలగూడ, నవంబర్ 23 ప్రభాతవార్త

హోల్‌సెల్, రిటైల్ విత్తనాల విక్రేతలు నాణ్యమైన, మెరుగైన వరి విత్తనాలనే విక్రయించాలని మిర్యాలగూడ మండల వ్యవసాయాధికారిదీరావత్ సైదానాయక్ అన్నారు. సాధారణ తనిఖీల్లో భాగంగా శనివారం పట్టణంలోని కిసాన్‌సీడ్స్ దుకాణాన్ని సందర్శించారు. అందులో భాగంగానే దుకాణంలో విక్రయిస్తున్న పలు కంపెనీల సీడ్ నమూనాలను పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అయననమాట్లాడుతూ దుకాణదారులందరూ విధిగా నిర్మిత నాణ్యత ప్రమాణాలు పాటించి విక్రయించాలని, లూజ్ విత్తనాలను విక్రయించరాదని, తప్పకుండావిత్తనాల



కొనుగోలు బిల్లును ఇవ్వాలన్నారు. చలి తీవ్రత దృశ్య విత్తనాలు మొలకెత్తే పరిస్థితి లేనందున 10కిలో విత్తనాలకు 80 గ్రాములనైట్రిక్ యాసిడ్‌ని పోసి మొలక కట్టుకోవాలన్నారు. అనంతరం షాపులోని రికార్డులను పరిశీలించారు.

## మాదిగలఆత్మీయసమ్మేళనానికి తరలి వెళ్లినఎమ్ఆర్ పిఎస్ నేతలు

నేరేడుచర్లనవంబర్23(ప్రభాతవార్త)

నల్లగొండలోని ఎన్ జి కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి శనివారం నేరేడుచర్ల నుండి ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎంఆర్ పిఎస్ నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కట్టుబడి ఏబిసిడి వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆత్మీయ సమ్మేళనానికి తరలి వెళ్లిన వారిలోఎమ్ ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు ఎడవల్లి అరుణ్ , మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సిద్ధపంగా ఆర్కే ,



ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షులు వడ్లమూడి ఉపేందర్ , మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పుట్కూరి భార్గవ్ సైదులు , ఎమ్మార్పీఎస్ నాయకులు సిద్ధపంగా సైదులు , ఇంద్రపల్లి అభి , ఎడవల్లి సైదులు , భాను , రంజిత్ తదితరులు ఉన్నారు

## మాదిగల ఆత్మీయ సమ్మేళనం

### - సభకు తరలిన ఎంఆర్‌పిఎస్ నాయకులు

మాడుగులపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త :

మిర్యాలగూడ నియోజకవర్గంలోని గాంధీనగర్, సుందర్‌నగర్‌కు చెందిన ఎంఆర్‌పిఎస్ నాయకులు భారీగా తరలి మాదిగల ఆత్మీయ సమ్మేళనం సభను విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు చింతలచేరి మురళి పిలుపునిచ్చారు. ఎస్‌సిలలో ఏబిసిడి వర్గీకరణ జరిగితేనే రిజర్వేషన్ ఫలాలు, ఎవరి వాటా వారికి దక్కుతాయని, వర్గీకరణ జరగనంత వరకు ఎస్‌సిలలో తక్కువ భాగమైన మాలలు మన రిజర్వేషన్ ఫలాలు అనుభవిస్తున్నారని, మాదిగల జనాభా ప్రకారం వారికి రావాల్సి న రిజర్వేషన్ వారికి కేటాయిస్తే మాదిగలకు దక్కాల్సి న ఉద్యోగ అవకాశాలు మాదిగలకు



దక్కుతాయని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు గుడాపూరి శ్రీను మాదిగ,చిన పంగ శ్రవణ్ మాదిగ, పూర రామకృష్ణ (ఆర్‌కే )మాదిగ, కుమారి మాదిగ, మంద శ్రీను మాదిగ, రాప్ నాగయ్య మాదిగ, చిట్యాల సురేందర్ మాదిగ, ఉబ్బపల్లి రాజశేఖర్, సతీష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనానికి కదం తొక్కిన మాదిగలు

త్రిపురారం. ప్రభాతవార్త:

ఎస్సీ వర్గీకరణ అమలుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరుతూ జిల్లా కేంద్రంలో శనివారం మాదిగల ఆధ్వర్యంలో చేపట్టిన మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి మండల కేంద్రంలో భారీ జన సమీకరణతో ఊరు వాడ కదిలింది. " నీ కోసం జరిగే పోరాటంలో నువ్వు పాల్గొనకపోతే నీ బానిసత్వానికి నువ్వే కారణం" అనే ప్రాతిపదికన మండల మాదిగ కుల పెద్దలు విస్తృతంగా సమీకరణలో పాల్గొనడంతో శనివారం భారీ ర్యాలీతో కదం తొక్కారు. డప్పు వాయిద్యాలు మహిళల కోలాట బృందాలు, నృత్యాలతో శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయం నుండి ప్రధాన చౌరస్తా వరకు ఆ ట పాటలు ఊరేగింపులతో ఉత్సాహంగా తరలివచ్చి వర్గీకరణ అమలు తోనే తమ సామాజిక వర్గానికి న్యాయం జరుగుతుందని గ్రహించిన మాదిగలందరూ రాజకీయాలకతీతంగా స్వచ్ఛందంగా తరలివచ్చి ఐక్యతను చాటారు. నల్గొండకు తరలి వెళ్లే వాహనాలను నాయకులు మడుపు శ్రీనివాస్, ఆలంపల్లి జానయ్య, అవి రెండ్ల వీరయ్యను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అవి రెండ్ల సైదులు, చిలుముల శీను, కూరపాటి సైదులు, రేపూరి కోటయ్య, దైద రవి,సుం డి శ్రీనివాస్, కత్తి వెంకటేశ్వర్లు, జెర్రిపోతుల నాగయ్య,కుమ్మరి విజయ్, కలకొండ శివ, మడుపు వెంకటేశ్వర్లు, అవిరేడ్లమట్టయ్య, కొంద భాస్కర్ తదితరులున్నారు.



# మిర్యాలగూడ వార్త

## ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### -మండల పశువైద్యాధికారిణి డాక్టర్ స్వప్న

మిర్యాలగూడ, నవంబర్ 23 ప్రభాతవార్త



పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో దామరచర్ల మండలం కేశవాపురం గ్రామంలో శనివారం గోపాలమిత్ర పశువైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దామరచర్ల మండలం కొండ్రపోల్ పశువైద్యాధికారిణి డాక్టర్ స్వప్న మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగాల్లో ప్రధానమైనపశు సంపదను సంరక్షించుకోవాలన్నారు. ఈ వైద్య శిబిరంలో 44 గేదెలకు పలురకాల వ్యాధులను గుర్తించి వాటికి సంబంధించిన వైద్యాన్ని అందించడంతో పాటు 26 దూడలకు నట్టల నివారణ మందులను తాపించినట్లు తెలిపారు. అనంతరం రైతులకు టీకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శివారెడ్డి, గోపాలమిత్రులు బిక్షానాయక్, బాలాజీనాయక్, వియేందర్, ప్రభాకర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

### -25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి

మిర్యాలగూడ, నవంబర్ 23 ప్రభాతవార్త



స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణంలోని 25వ వార్డుకు చెందిన గంధం వెంకన్నకు 20వ వార్డు కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి.అధ్వర్యంలో రూ.44 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును శనివారం లబ్ధిదారుడికి అందజేసినట్లు 25వ వార్డు కాంగ్రెస్ పార్టీఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జానకిరామ్‌రెడ్డి మాట్లాడుతూ పేదలకు మెరుగైన కార్పొరేట్ వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్‌పథకం పేదలకు వరం లాంటిదన్నారు. సహకరించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్ల శ్రీనివాస్, పోగుల సృజన్ తదితరులు పాల్గొన్నారు

## రమేష్ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి

త్రిపురారం. ప్రభాతవార్త:

ములుగు జిల్లా వాజేడు మండలంలో పంచాయతీ పనిచే స్తున్న రమేష్ ను పోలీస్ ఇన్ ఫార్మర్ అనే నెపంతో మావోయిస్టులు చంపడం పట్ల నల్గొండ జిల్లా పంచాయతీ కార్య దర్శుల సంఘం తమ నిరసన వ్యక్తం చేసింది. ఈ మేరకు శనివారం సం ఘం జిల్లా గౌరవ సలహాదారు కోడి రెక్క రాజేందర్, మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్ష,కార్యదర్శులు ఫేక్ జాఫర్,జ ల్లా ఉపేందర్ లు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగిగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం నిర్దేశించిన విధులు నిర్వహిస్తున్న రమేష్ ను మావోయిస్టు చంపడం గర్హనీయమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలం దిస్తున్నపంచాయతీ కార్యదర్శులకు రక్షణ కరువైందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా మృతుని కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల పరిహారం చెల్లించడంతో పాటు, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. వారి వెంట సంఘ నాయకులు అజ్మత్, సతీష్ రెడ్డి, విజయ, గజ్జె ల అనిత, అవినాష్, మాతంగి నవీన్, ఆదాసి శ్రీనివాస్ తదితరులున్నారు.

## కంది పండును పరిశీలించిన ఏవో నాగేశ్వరరావు

తిరుమలగిరి నవంబర్ 23 ప్రభాతవార్త.

తిరుమలగిరి మండలంలోని మాలిపురం గ్రామంలో కంది పూ త దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు మండల వ్యవసాయ అధికారి శనివారం నాడు వివరించారు మొదటగా కంది మొగ్గ తో డి గే దశలో మరియు మొగ్గ తొడిగిన పది రోజులకు మేపిక్ క్వా ట్ క్లోరైడ్ 2000 పిపిఎంను మందును 49 మిల్లీ లీటర్ల మందును 200 లీటర్ల నీటిలో ఎకరాకు పిచికారి చేసినట్లయితే పూత రాలటం తగ్గునుకంది పంట కు ఆశించు పురుగులు ఆకు గూడు ఆశించినప్పుడు ఆకు గూడుగా అయి లోపల పురుగు ఉండే ఆకులను పుష్పాలను లేత కాయలను తొలసి తింటాయి దీని నివారణకు మోనోక్రోటోఫాస్ 36 శీలి మందును 1.6 మిల్లీలీటర్లు లేదా క్విని ల్ పాస్ 25 ఈసీ మందును 2.0 మిల్లీలీటర్లు ఒక లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలి. మారుకా మచ్చల పురుగు ఇది పూత దశలో కంది మొక్కను ఆశించును ఇది ఆశించడం వల్ల కందిలోని పూత మొగ్గ మొత్తం గూడుగా అయ్యి లోపల ఈ మారుక మచ్చలు పురుగు ఉండి వాటిని తింటాయి. దీని నివారణకు క్లోరి పైరిఫాస్ 20 ఈసీ



మందును 2.5 మిల్లీలీటర్లు ప్రొఫినో పాస్ 50 ఈసీ మందును 2.0 మిల్లీలీటర్లు నోవల్యురాన్ 10 ఈసీ మందును 0.75 మిల్లీలీటర్లు పిచికారి చేయాలి అట్లానే పురుగు ఉధృతి చాలా ఎక్కువగా ఉంటే స్పైను సాడ్ 45 శీది మందును 0.3 మిల్లీ లీటర్లు లేదా ఏమమెక్ట్ న్ బెంజోయేట్ 5 శీటి మందును 0.4 గ్రాములు లేదా ఫ్లూ బెండమయిడ్ 39.35 శీది ను 0.2 లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 18.5 శీది ను0.3 లేదా ల్యాండ్ సహిలోత్రిన్ 5 నిది ను 1.0 పిచికారి చేయాలి ఇట్లా చేసినట్లయితే పంటను కాపాడుకోవచ్చునని ఏవో తెలిపారు ఆయన వెంట ఏ ఈ ఓ వెంకటరెడ్డి రైతులు దూలం వెంకన్న తదితరులున్నారు

## బిజెపి శ్రేణులు సంబరాలుమోతె

.నవంబర్23,(ప్రభాతవార్త.

.మహారాష్ట్రలో బిజెపి విజయం సాధించడంతో మండల బిజెపి శ్రేణులు శనివారం మండల పరిధిలోని రాఘవపురం క్రాస్ రోడ్ వద్ద టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. మోదీ నాయకత్వంలో బిజెపి పార్టీ దేశంలో తిరుగులేకుండా విజయాలు సాధిస్తుందని వారు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి ,స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భూక్యా శంకర్, ధర్మారెడ్డి, నాగం వెంకటేశ్వర్లు, మల్సూర్ నాయక్, పాలకుర్తి పవన్, రామ్ చంద్రు, మైనంపాటి వెంకట్ రెడ్డి, రంగనాయక్ తదితరులు పాల్గొన్నారు.



## నకిలీ ఎరువులు విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

నాగారం నవంబర్ 23 ప్రభాతవా



ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ షాపులలో నకిలీ ఎరువులు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. శనివారం నాగారం మండల పరిధిలోని ఎరువుల మందుల దుకాణాలను ఐకెపి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నకిలీ ఎరువుల విత్తనాల బారిన పడి నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాలు ఎరువుల మందులు విక్రయించిన షాపు యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట తుంగతుర్తి ఏడిఏ బాలకృష్ణ మండల వ్యవసాయ అధికారి కృష్ణ కాంత్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

మోతె.. నవంబర్ 23, ప్రభాతవార్త.

.విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, తహసిల్దార్ సంఘమిత్ర అన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని ఉర్లుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.పరిసరాల పరిశుభ్రత, తాగునీటి సమస్యలు ఏమైనా ఉన్నాయానే విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కిచెన్ వంట సామగ్రిని, అన్నం, కూరలను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ఏపిఎం వెంకయ్య, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు



## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

### తాసిల్దార్ శ్రీనివాసరావు

నూతనకల్. నవంబర్ 23 ప్రభాతవార్త.



ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని తాసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు శనివారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా ఐకెపి సెంటర్లో ధాన్యాన్ని పరిశీలించి మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా నిర్వాహకులు చూసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమ పథకాలపై కళాజాత ప్రదర్శన

మద్దిరాల /నవంబర్ 23:ప్రభాతవార్త :



ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ఆదేశాల మేరకు డి పి ఆర్ ఓ పర్యవేక్షణలోఎంపీడీవో సహాయ సహకారాలతో మండల కేంద్రంలో మరియు మండల పరిధిలోని గోరంట్ల, రెడ్డిగూడెం గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక సారథి టీం లీడర్ ఈర్ల సైదులు కళాబృంచే కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వెన్నెల నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అభయ హస్తం ఆరు గ్యారెంటీ లపై ప్రజలందరూ అవగాహన కల్పించుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు గద్దం ఉదయ్, మాగి శంకర్, శ్రీకాంత్, వేణు, ఉపేందర్, మంజుల, శిరీష , రాధ మరియు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## ఎల్లంల రాములు కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన. కుంభ మంజుల.

తిరుమలగిరి నవంబర్ 23 ప్రభాతవార్త.



తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామం లో ఎల్లంల రాములు గత వారం రోజుల క్రితం అనారోగ్య కారణాల వలన మరణించారు ఆ విషయం తెలుసుకొని శనివారం నాడు కుటుంబాన్ని పరామర్శించిన కుంభం మంజుల సతీష్ గౌడ్ ఆ కుటుంబంనికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు సూచన మేరకు 5000 వెల రూపాయలు, 50కేజీల బియ్యం ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు చెరుకు వేణు రావు మాజీ సర్పంచ్ ఎల్లముల యాకన్నా పొన్నం వెంకన్న మాజీ వర్డ్ మెంబర్ ఎల్లముల అశోక్ యాదవ్ గారు చిలుకల శ్రీశైలం యాదవ్ ఆకుల రమేష్ కదారి లింగయ్య కామిడి విరారెడ్డి ఎల్లముల ముత్తయ్య బొద్దు సంతోష్ యాదవ్, ఎల్లముల మల్లేష్ ఎల్లముల పుల్లయ్య ఐలబోయిన కృష్ణ గారు సాకి మల్లయ్య ఎల్లముల కుమార్ రాంజీ నాయక్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులపై అధికారుల నజర్ నహి

నాగారం నవంబర్ 23 ప్రభాతవార్త.

పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పనితీరు పై సంబంధిత శాఖ అధికారులు నజరు వేయడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.ఒక పక్క జర్నలిస్టులమని చెబుతూ మరోపక్క ప్రభుత్వ ఆఫీసుల్లో తిష్ట వేసి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రచారం జరుగుతున్న మండల ఉన్నత అధికారులు పట్టించుకోకపోవడం అంతర్యం ఏమేమిటని మండల మేధావి వర్గం ప్రశ్నిస్తుంది. జర్నలిస్టులుగా బాధ్యతలు ఉంటే మంచిదే గాని ప్రతి పనిలో జోక్యం చేసుకుంటూ తమను కలిస్తే పని అయిపోతుందని ధోరణిలో కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులు వ్యవహరిస్తున్నారనీ ప్రజలు వాపోతున్నారు. ఇదంతా చూసిన రెగ్యులర్ ఉద్యోగులు ఎలాంటి హోదా లేకుండా పోరుగు సేవల ద్వారా పనిచేస్తున్న ఉద్యోగులకు భయపడాల్సి దుస్థితి ఏర్పడిందని మనోవేదనకు గురవుతున్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తున్నారు అని విశ్వసనీయ సమాచారం. జర్నలిస్టుగా చెప్పుకుంటే తమకు ఏ అభ్యంతరం లేదుగానీ ప్రభుత్వ యంత్రాంగంలో వారి ఆధిపత్యం పై మాత్రం అసహనం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం ఇప్పటికైనా సంబంధిత వివిధ శాఖల మండల ఉన్నత అధికారులు జిల్లా అధికారులు కాంటాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులపై దృష్టి సారించి కఠినమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం

.నూతనకల్.. నవంబర్ 23 ప్రభాతవార్త.



.అన్ని దానాల కన్నా అన్న దానం మిన్న అని మాజీ సర్పంచ్ గుర్రం సత్యనారాయణ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎర్ర పహాడ్ గ్రామం లోని వారి స్వగృహంలో కుమారుడు కోడలు గుర్రం శ్రీధర్ గౌడ్,లావణ్య దంపతుల కుమార్తె చిన్నారి మనోజ్ఞ మొదటి పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప,శివ మాల ధారణ స్వాములచే స్వామివారలకు ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు, అభిషేకాలు,అంగపూజ,అష్టోత్తర శతనామావళి, పంచామృతాభిషేకాలు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గురు స్వాములు లింగాల మల్లేష్,లింగాల రామచంద్రయ్య,వెంకటయ్య, వెంకన్న,అనంతుల లింగమూర్తి, ఆంజనేయులు,నారగాని యాకస్వామి,వసుల రవి యాదవ్,నారగాని రాజేష్,శీలం మధు,గుండా భరత్,అనంతుల సోమయ్య,వెంకన్న, కామిని కిరణ్ గురు స్వామి, గద్దం మహేష్ మారగాని రమేష్,బొడ్డుపల్లి ఉదయ్, బాణాల శివ, తదితర స్వాములు,కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు,భక్త ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి

*ఆలేరు, నవంబర్ 23 ప్రభాతవార్త*

ఆలేరు రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని ఆలేరు రెవిన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు యాదగిరిగుట్ట లో ఆయన నివాసంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాధన కమిటీ కన్వీనర్ పసుపునురి వీరేశం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఆలేరు రెవెన్యూ డివిజంగా ఏర్పాటు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించడం జరిగిందని అట్టి విషయాన్ని ఎమ్మెల్యే చొరవ తీసుకొని ఆలేరు రెవెన్యూ డివిజన్ గా అధికారికంగా ప్రకటన చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ రాచకొండ జనార్ధన్, చెక్క వెంకటేష్, ఎండి సలీం, పద్మ సుదర్శన్ ,కామెడీ ఉప్పలయ్య, కల్లెపు అడవయ్య ,నంద గణేష్, బాంబే రవి, కమిటీ కృష్ణ, హరి, కట్ట సమరసింహారెడ్డి ,చౌడబోయిన కనకయ్య, వెలుగుల వెంకటేశం పాల్గొన్నారు



# ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం

*తుర్కపల్లి ,నవంబర్ 23 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ స్వతంత్ర సమరయోధుడు భగవాన్ శ్రీ బిర్సా ముండా జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్ జాతీయ గౌరవ దివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నందు ట్రైబల్ ట్రెడిషనల్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్ లు మాట్లాడుతూ విద్యార్థులు రకరకాల సాంప్రదాయ వంటలను తీసుకొచ్చి ప్రదర్శించి వాటి యొక్క పోషక విలువల గురించి తెలియజేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల మనం మర్చిపోతున్న స్థానిక వంగడాల ప్రాముఖ్యత తెలవడంతో పాటు ఆ వంగడాలతో చేసే వివిధ రకాల సాంప్రదాయ వంటలు కూడా తెలుస్తాయని అన్నారు. ఈ పదార్థాలు మంచి పోషక విలువలు కలిగి ఉండి మానవ ఆరోగ్యమును కాపాడడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నాయని అన్నారు. తక్కువ వర్షం పాదంతో కూడా పండే పంటలు కాబట్టి రైతులకు మేలు కలుగుతుందని, ఇటీవల కాలంలో వీటికి మంచి డిమాండ్ ఉండడం వల్ల వీటిని సాగు చేసి రైతు సోదరులకు లాభం చేకూరుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ వంటకాలను ఎంపీడీవో, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు రుచి చూసి ప్రదర్శించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బల్ల ఉపేందర్ రావు, దేశ శ్రీనివాసాచారి, పెద్ది బిక్షమయ్య, పలుగుల సతీష్ కుమార్, దూదిపాల జ్యోతి, చింతలపూడి విశ్వేశ్వరరావు, శ్రీరామ్భట్ల మాధురి, భాశెట్టి విష్ణు, బీరవెల్లి హరిత, రాజమైన అంబాజీ, ఆదరాశి పల్లి వెంకటలక్ష్మి, మల్లం చంద్రమోళి, విద్యార్థులు పాల్గొన్నారు



# శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

*తుర్కపల్లి ,నవంబర్ 23 ప్రభాతవార్త*

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం భవానంతపురం గ్రామ పరిధిలోగల శ్రీ పాండురంగ ఆశ్రమంలో శనివారం నిర్వహించిన శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి కళ్యాణ మహోత్సవంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్యాణమూర్తులకు పట్టు వస్త్రాలు, బియ్యాన్ని సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ పాండురంగ ఆశ్రమం ను మొత్తం కలియతిరిగి ఆశ్రమ చరిత్ర, విశిష్టతను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ప్రత్యేకమైన భోజనాన్ని ప్రసాదంగా స్వీకరించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాండురంగ ఆశ్రమ నిర్వాహకులు అప్పల సత్యనారాయణ శర్మ, అప్పల విఠల్, శర్మ అప్పల రసరాజు శర్మ, అప్పల రాధాపతి శర్మ ,అప్పల భవానంద శర్మ, యాదగిరిగుట్ట కౌన్సిలర్ ముక్కెర మలేష్ యాదవ్, నాయకులు మారగోని శ్రీరామ్ మూర్తి గౌడ్, కోలా కృష్ణ, పిఆర్ఓ ఆదిమూలం సురేష్ పాల్గొన్నారు



# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం.

*మఠంపల్లి. నవంబర్ 23 ప్రభాతవార్త:*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శనివారంశాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూర్రి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభాచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

*నేరేడుచర్ల నవంబర్ 23 (ప్రభాతవార్త)*

నేరేడుచర్ల పట్టణ బిఆర్ యస్ కార్యాలయం లో శనివారంబి అర్ యస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి బిఆర్ యస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ మార్కెట్ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, బి ఆర్ ఎస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్, లింగయ్య యాదవ్, జయబాబు, సుదర్శన్, పిచ్చిరెడ్డి, షేక్ హుస్సేన్, పెద్దపంగ ఉపేందర్, ఇంజమూరి రాజేష్, గురవయ్య,జీలకర్ర రామస్వామి, బుడిగే సతీష్ వాసు, జింకల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు






# హాస్టల్లో వైద్య శిబిరాలు

*మోటకొండూర్ ప్రభాతవార్త నవంబర్ 23*



మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ ,జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు డాక్టర్ విజయ్ డాక్టర్ హారిక శనివారం నాలుగు గంటల నుండి ఆరు గంటల వరకు గురుకుల పాఠశాల ,బాయ్స్ ఎస్ సి హాస్టల్లో వైద్యశిబిరాలు నిర్వహించారు . విద్యార్థులకు వైద్య సేవలు అందించి మందులను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా హాస్టల్లోని వంటగది వంట సామాగ్రి చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రతను పరిశీలించారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని , పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని పిల్లలందరూ వ్యక్తిగత శుభ్రతను పాటించాలని సూచించారు .ఈ వైద్య శిబిరాలలో వైద్య సిబ్బందితో పాటు ఆశాలు తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక అధికారి ఎంపిఓ బృందం ఆకస్మిక తనిఖీ

*రాజాపేట డిసెంబర్ 23 ప్రభాతవార్త*



రాజాపేట మండలం రఘునాథపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాజాపేట మండల ప్రత్యేక అధికారి జింకల శ్యాంసుందర్, ఎంపీవో ఆలె కిషన్ బృందం ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.. అన్నం బాగానే ఉందని, కానీ కూరలు మాత్రం కొంచెం పలచగా ఉన్నవని తెలిపారు.. అనంతరం స్కూల్ పరిసరాలు, సానిటేషన్ పనులను పరిశీలించారు.. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు...

# గురుకుల విద్యాలయంలో ప్రత్యేక వైద్య శిబిరం

*రాజాపేట నవంబర్ 23 ప్రభాతవార్త*

రాజపేట సాంఘిక సంక్షేమ. గురుకుల విద్యాలయంలో విద్యార్థుల కొరకు హెల్త్ క్యాంపునిర్వహించారు. ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సంరక్షణ పై విద్యార్థులకు పలు సూచనలు చేసి సలహాలు వైద్యాధికారి భరత్ ఇచ్చారు . ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు అనారోగ్యంతో బాధపడితే ప్రిన్సిపాల్ కు తెలుపాలని వెంటనే చికిత్స అందిస్తామన్నారు. ముఖ్యంగా విద్యార్థులందరు చలి తీవ్రతతో సీజనల్ వ్యాధులు సోకకుండా జాగ్రత్త వహించాలని చెప్పారు జలుబు, దగ్గు,జ్వరం వచ్చే అవకాశాలు ఉన్నందున పరిశుభ్రత పాటించాలన్నాను, వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు కడుక్కోవడం, వంటగది, స్టోరేజ్ గది పరిసరాల పరిశుభ్రత కోసం సూచనలు అందించాను , ప్రిన్సిపాల్ సుధాకర్ , ఏఎన్ఎంఅనిత, హెల్త్ సూపర్వైజర్ అనిత, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు

# శ్రీవెంకటేశ్వరుని సన్నిధిన ఘనంగా కార్తీక మాసోత్సవాలు

*మేళ్లచెరువు నవంబర్ 23 ప్రభాతవార్త*

శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియా నగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో శనివారం కార్తీక మాసోత్సములు, దీప ప్రార్ధనలు, ఆకాశ దీపోత్సవం, సహస్రనామ అర్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, పల్లకీ సేవలు, దైవ నామస్మరణ భజనలు, అన్న ప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నరగిరినాధుని ర ంగభట్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల



వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, బొర్రా రాజ గోపాలంతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సిపిఐ శత వార్షికోత్సవాలను విజయవంతం చేయాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

*నేరేడుచర్లనవంబర్23(ప్రభాతవార్త)..*

సిపిఐ శతజయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లుపిలుపునిచ్చారుశనివారం నేరేడుచర్లలోని సిపిఐ కార్యాలయం లో నిర్వహించిన మండలసమితి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి నేరేడుచర్ల మండలంలో సిపిఐ పార్టీని విస్తృత పరచడం కోసం పార్టీ శ్రేణులు విశేషంగా కృషి చేయాలని ,పార్టీ లేని గ్రామాలలోప్రజాసంఘాలనునిర్మించడంద్వారా పార్టీని బలోపేతం చేయవచ్చు అన్నారు, నవంబర్ 26నుంచి డిసెంబర్ 26 వరకు పార్టీ ప్రజా సంఘాల సభ్యత్వం పునరుద్ధరణ కార్యక్రమాన్ని చేపట్టి అన్ని శాఖ మహాసభలు పూర్తి చేయాలని వాటితో పాటుపార్టీ ప్రజాసంఘాల గ్రామమండల జిల్లా మహాసభలు పూర్తిచేసి పార్టీ నిర్మాణాన్ని పటిష్ట పరచాలని కోరారు, డిసెంబర్ 30వ తేదీన నల్లగొండ జిల్లా కేంద్రంలో సిపిఐ పార్టీ శత వార్షికోత్సవ వేడుకల ప్రారంభ బహిరంగ సభ జరుగుతుందని ఆ తరువాత ఏడాది పాటు దేశ వ్యాప్తంగా దిగ్విజయంగా



నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమాలు విజయవంతానికి పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు,ఈ సమావేశానికి ఊదర వెంకన్న అధ్యక్షత వహించగా బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మండవ వెంకటేశ్వర్లు పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం కొమ్మరాజు వెంకట్ పరికే భరత్ పాల్గొన్నారు

# సిపిఎం జిల్లా తృతీయ మాహాసభలను జయప్రదం చేయండి

*హుజూర్‌నగర్ రూరల్, నవంబర్23, ప్రభాతవార్త:*

ఈ నెల 29 నుంచి డిసెంబర్ 1 వరకు సూర్యాపేట పట్టణం గాంధీ పార్కు లో జరగనున్న సిపిఎం జిల్లా మాహాసభలను జయప్రదం చేయాలని ఆపార్టీ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ కోరారు.శనివారం మండలంలోని గోపాలపురం గ్రామంలో జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గత ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో పూర్తిగా విఫలం చెందిందని ఆరోపించారు . ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలు మహిళలకు ఫ్రీ బస్సు ,ఉచిత విద్యుత్ మాత్రమే అమలవుతున్నాయని చెప్పారు. రైతు భరోసా



,రైతు రుణమాఫీ,సామాజిక భద్రత పెన్షన్ లు పెంపు , ఇండ్లు ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు అమలు పరచడములో చిత్తశుద్ధి చూపలేదని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాటాలు చేస్తుందని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు , సానుభూతిపరులు మహాసభ లో పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో చందాల బిక్షం, సిద్దెల వెంకటయ్య, చిలుకూరి తిరపయ్య, అన్నపునేని మాధవరావు, చీకూరి నాగేంద్రమ్మ ,నరసయ్య పాల్గొన్నారు.

# సనాతన ధర్మాన్ని ఆటంకపరిచే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి

### తెలంగాణ ప్రాంత ధర్మ జాగరణ ఉపాధ్యక్షులు శ్రీనివాస్

*నేరేడుచర్ల నవంబర్ 23 (ప్రభాతవార్త)*

సనాతన ధర్మాన్ని ఆటంక పరుస్తున్న శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ప్రాంత ధర్మ జాగరణ ఉపాధ్యక్షులు శ్రీరామచంద్రుని శ్రీనివాస్ అన్నారు ఆయన శనివారం నేరేడుచర్ల మండలం బక్కయ్య గూడెం మేడారం పతేపురం నేరేడుచర్ల లో ధర్మ జాగరణ సమితి తెలంగాణ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన హిందూ ప్రచార రథయాత్ర ఊరేగింపులో మాట్లాడుతూ హిందూ మతం ఒక జీవన విధానం అని ప్రతి ఒక్కరూ సనాతన ధర్మాన్ని పాటించాలని పిలుపునిచ్చారు, హిందువులను విడగొట్టి సనాతన ధర్మాన్ని చిన్నాభిన్నం చేసేందుకు కొన్ని శక్తులు చేస్తున్న ప్రయత్నాలను తిప్పి కొట్టాలన్నారు, గ్రామాలలో ధర్మరక్ష సమితులను



ఏర్పాటు చేసి భజన మండలి సత్సంగాలు సామూహిక పండుగలు జరుపుకొని సనాతన ధర్మాన్ని రక్షించాలన్నారు, గ్రామదేవతలకు నిత్య దూప దీప నైవేద్యాలు జరిగే విధంగా శిక్షణా తరగతులను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు, రథయాత్రకు ఆయా గ్రామాల్లో కోలాటాలతో భజనలతో భక్తిశ్రద్ధలతో స్వాగతం పలికారు ఈ రథయాత్రలో లక్ష్మయ్య ,అప్పయ్య, రాచకొండశేఖర్, రాచకొండ శ్రీనివాస్, వీరయ్య, ఊటుకూరి నటరాజ్ ,నరేందర్, పుల్లయ్య, కొణతం నాగిరెడ్డి, మా శెట్టి మోహన్, రాము, శంకర్ రెడ్డి, శ్రీనివాస్ , వీరవల్లికోటేశ్వరరావు, వెంకటరెడ్డి,వెంకటేశ్వర్లు ,సత్యనారాయణ రెడ్డి, వాసు ,సుబ్రహ్మణ్యం, చారి తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి అందించేందుకు చర్యలు

*హుజూర్ నగర్ రూరల్, నవంబర్ 23 , ప్రభాతవార్త :*

ప్రతి ఇంటికి ప్రజా పాలన పథకాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని హుజూర్ నగర్ మండల ఇన్చార్జి యం పి డి ఓ లావణ్య అన్నారు . శనివారం మండల పరిధిలోని గోపాలపురం, బూరుగడ్డ గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కళాజాత ప్రదర్శన నిర్వహించారు . ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సంధర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన 6 గ్యారంటీల అమలు తీరును కళాకారులు గ్రామంలో ప్రదర్శించారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీమ్ లీడర్ వేముల శ్రవణ్, కళాకారులు గంట భిక్షపతి, పల్లెల లక్ష్మణ్, కుందమల్ల నాగలక్ష్మి, ఒంటెపాక ప్రియంక, నెమ్మాది స్రవంతి, మేడి ప్రియదర్శిని,మేడి ఇందిర లతో పాటు ఆయా గ్రామాల కార్యదర్శులు గిరిజ,ఇందిర తదితరులు పాల్గొన్నారు.




# సర్వే సమాచారమును తప్పులు లేకుండా డేటా ఎంట్రీ చేయాలి

### - తహసిల్దార్ జ్యోతి

*మేళ్లచెరువు నవంబర్ 23 ప్రభాతవార్త*

స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో, మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆన్‌లైన్ డేటా ఎంట్రీ కార్యక్రమాలను తహసిల్దార్ పోలేని జ్యోతి పరిశీలించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలు ప్రతి ఇంటిలో నమోదు చేసిన కుటుంబ సమాచారంనుఆన్‌లైన్ డేటా ఎంట్రీలో తప్పులు లేకుండా, పొరపాట్లు లేకుండా శ్రద్ధగా నమోదు చేయాలని డేటా ఎంట్రీ ఆపరేటర్లను కోరారు. మండలంలోని అన్ని కుటుంబాల సమాచారంను ముమ్మరంగా ఆన్‌లైన్ డేటా ఎంట్రీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ, డేటా ఎంట్రి ఆపరేటర్లు పాల్గొన్నారు.

# ఎండిఆర్ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత దంత వైద్యపరీక్షలు

### - సిరి డెంటల్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య పరీక్షల నిర్వహణ

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 23 ప్రభాతవార్త*




హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన సిరి డెంటల్ హాస్పటల్ ఆధ్వర్యంలో శనివారం ఎండిఆర్ పాఠశాల విద్యార్థులకు ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో డెంటల్ డాక్టర్ కె.మల్లీశ్వరి విద్యార్థినీ, విద్యార్థులకు దంత సంరక్షణ తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించడంతోపాటు పళ్లు పుచ్చిపోకుండా తినే ఆహారపదార్థాలను, అలవాట్లను వివరించారు. 450 మంది విద్యార్థులకు ఈ సందర్భంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, పేస్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరి డెంటల్ హాస్పటల్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ సన, మౌనిక, ఎండిఆర్ స్కూల్ కరస్పాండెంట్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నలబోలు భూపాల్‌రెడ్డి, ఏవో పింగళి నర్సిరెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# 25న, లోటస్ టెంపుల్ 11వ, వార్షికోత్సవం

*రాజాపేట, నవంబర్ 23 ప్రభాతవార్త*

ఈనెల 25వ, తేదీన యాదగిరిగుట్టలోని లోటస్ టెంపుల్ 11వ, వార్షికోత్సవం వేడుకలు జరగనున్నట్లు లోటస్ టెంపుల్ కార్యవర్గ సభ్యులు తెలిపారు. శనివారం రాజాపేట లో కరపత్రాల పంపిణీ చేసిన సందర్భంగా వారు వివరాలు చెప్పారు. 25వ, తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు గణపతి పూజ పుణ్యాహవాచనం, 11 గంటలకు శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి 108 కలశములతో పంచామృతాభిషేకం, మధ్యాహ్నం 12 గంటలకు రుద్ర హోమం బలి ప్రధానం పూర్ణాహుతి, మధ్యాహ్నం ఒంటిగంటకు అమ్మవారికి మహా నివేదన, మంగళ హారతి, తీర్థ ప్రసాద వితరణ అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.



## ఘనంగా ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ జన్మదిన వేడుకలు

*చౌటుప్పల్, నవంబర్ 23 ప్రభాతవార్త*

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, విశ్రాంత ఐపిఎస్ అధికారి ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ జన న్మదినం సందర్భంగా శనివారం పట్టణంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు అందోజు శంకరాచారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని కల్లుగీత కార్పోరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జన్మదిన కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. రక్తదానం చేసిన వారికి సర్టిఫికేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, సుర్వి యాదయ్య, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, తాడూరి పరమేష్, కొండ శ్రీనివాస్, నలపరాజు రమేష్, శ్రీరాముల



నర్సింహా, నీళ్ల లింగస్వామి, రఘు, చంద్రశేఖర్, నర్రా నిర్మల, పోకల ఎలిజబెత్, వేముడాల రాణి, అంజన్‌కుమార్, పుదారు కృష్ణ, చిలుకరాజు శివ, నాగేంద్రబాబు, కదారి సైదులు తదితరులున్నారు.




# సిపిఎం పార్టీ బహిరంగ సభను జయప్రదం చేయండి

### బుర్ర శ్రీనివాసు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి

*తుంగతుర్తి.నవంబర్ 23. ప్రభాతవార్త*

సిపిఎం పార్టీ జిల్లా మహాసభల సందర్భంగా ఈనెల 29వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలో గాంధీ పార్క్ లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు శనివారం తుంగతుర్తి మండలం లోని రావులపల్లి గ్రామంలో శాఖ సమావేశంలో మాట్లాడుతూ పోరాటాల గడ్డ సూర్యాపేట జిల్లా కేంద్రంలో సిపిఎం పార్టీ మూడవ జిల్లా మహాసభలు జరుగుతున్నందున 29వ తేదీలో పెద్ద బహిరంగ సభ ఉంటుంది ఈ సభకు సిపిఎం పార్టీ శ్రేణులు కర్షకులు కార్మికులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు దేశంలో నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం బడుగు బలహీన వర్గాల ప్రయోజనాల కోసం పోరాడుతున్న సిపిఎం పార్టీని ఆదరించాలని అన్నారు పాలకులు ప్రజాప్రయోజనాలు కాకుండా కొంతమంది వ్యక్తుల ప్రయోజనాల కోసం ఓట్ల కోసం అనేక రకాలైన వాగ్దానాలు ఇచ్చి ఎన్నికల అయిన తర్వాత మోసపూరిత విధానాలు అవలంబిస్తుందని అన్నారు సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందాలని నిత్యావసర వస్తువులను ధరలను తగ్గించాలని కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని స్కీం వర్కర్లకు కనీస వేతనం



అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని అసంఘటితరంగా కార్మికులకు పని కల్పించాలని పింఛన్ ఇవ్వాలని నిరంతరం పోరాటం చేస్తుంది సిపిఎం పార్టీ అని అన్నారు సిపిఎం పార్టీ జిల్లా మహాసభలలో గత మూడు సంవత్సరాల నుంచి పార్టీ ఉద్యమ నిర్మాణం చర్చించి రాబోయే కాలంలో ప్రజల కోసం అవసరమయ్యే విధానాలపై చర్చించి సిపిఎం పార్టీ తీర్మానాలను ప్రకటించి ముందుకు పోతుందని ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మహాసభను జయప్రదం చేయడం కోసం అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ శాఖ కార్యదర్శి జోగునూరి దేవరాజు వీరన్న ఆదిత్య రామస్వామి సోమయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## సిపిఎం పార్టీ బహిరంగ సభను జయప్రదం చేయండి.

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు శేఖర్ రావు

*నేరేడుచర్ల నవంబర్ 23( ప్రభాతవార్త)*

ఈనెల 29న సూర్యాపేటలో జరిగే సిపిఎం పార్టీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు కోరారు. శనివారం నేరేడుచర్ల లోని హరి బండి భవన్ లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా తృతీయ మహాసభలు ఈనెల 29 ,30 డిసెంబర్ 1వ తేదీలో జరగనున్నట్లు తెలిపారు, జిల్లాలో నేటికీ అపరిష్కృతంగా ఉన్న విద్యా, వైద్యం, ఉపాధి, భూమి, చేతివృత్తులు, రైతు, కార్మిక, మహిళా సమస్యలపై భవిష్యత్తులో అనేక పోరాటాలు చేపట్ట నున్నట్లు తెలిపారు. నిరుద్యోగ సమస్యలను



పరిష్కరించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విమర్శించారు .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, కుంకు తిరుపతయ్య, నీలా రామ్మూర్తి, ఎస్కే ఆఫీస్, మొగిలిచర్ల రుద్రమ్మ ,సిహెచ్ కృష్ణవేణి ,పాతూరు శ్రీనివాసరావు, కొండా వెంకటయ్య, గుర్రం యేసు తదితరులు పాల్గొన్నారు.

### మదర్ డైరీ పాడి రైతు కుటుంబాలకు అండగా నిలుస్తుంది

*ఆలేరు ,నవంబర్ 23 ప్రభాతవార*

మదర్ డైరీ పాడి రైతు కుటుంబాలకు అండగా నిలుస్తుందని నార్మల్ మదర్ డైరీ డైరెక్టర్ బత్తుల నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఆలేరు మండలం శారాజుపేట గ్రామానికి చెందిన మదర్ డైరీ పాల సంఘం లో పాడి రైతు పెండ్యాల సాయికుమార్ మృతి చెందడంతో ఆ రైతు కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో మదర్ డైరీ సంఘంలో ఉన్న పాడి రైతుల కుటుంబాలకు సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు . మొరిగాడి ఉప్పలయ్య, పెండ్యాల సత్యనారాయణ, ఐల యాకయ్య, పుట్టల నర్సింలు, దూడల ఆంజనేయులు, పాల సెంటర్ సెక్రెటరీ కంతి మహేందర్ పాల్గొన్నారు

## సామూహిక పారాయణం

*రాజాపేట, నవంబర్ 23 ప్రభాతవార్త*

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం రాత్రి శ్రీ శ్రీమన్నారాయణ భజన బృందం సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణం చేపట్టారు. వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వం ర్యంలో విష్ణు సహ్ర సనామార్చనలు, హ నుమాన్ చాలీసా, గోవింద నామాలు, శ్రీ లలిత సహస్రనామార్చనలు పలు అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిర్రు భాగ్య లక్ష్మి, బోగ లత, అమృత, ఉప్పల స్వప్న, కృష్ణ లీల బీర్ గాయత్రి తదితరులున్నారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు మంగళహారతి నైవేద్య సమర్పణ చేశారు. తీర్థ ప్రసాద వితరణ జరిగింది. గ్రామ, ప్రజల క్షేమం కోసం ప్రతి శనివారం పారాయణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు విష్ణు సహస్రనామ మహిళా బృందం సభ్యులు చెప్పారు.

## ప్రభుత్వ లక్ష్యానీ నీరుగారుస్తున్న ఎన్యూమరేటర్ పై చర్యలు తీసుకోవాలి

### . గృహంలోనే కుటుంబ సర్వే చేస్తున్నా ఎన్య మారేటర్

*గరిడేపల్లి, నవంబర్ 23(ప్రభాతవార్త):*

మండలాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే తూతూ మంత్రంగా చేపడుతూ ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు . ఈ సంఘటనకు సంబందించిన వీడియో సోషల్ మీడియా లో వైరల్ అవుతుంది . వివరాల్లోకి వెళితే గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో ఎన్యూమరేటర్ అంగన్వాడీ టీచర్ పుష్ప ఇంటింటికి వెళ్లి సర్వే చేయకుండా ఒక దగ్గరే కూర్చొని ఫామ్ లు నింపడం పట్ల శనివారం గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటింటికి తిరగకుండా ఒకరి ఇంట్లో కూర్చుని అందరినీ అక్కడికే పిలిపించుకొని వారు చెప్పిన వివరాలనే నమోదు చేస్తూ ప్రభుత్వ లక్ష్యాన్ని నీరు కారుస్తుందని ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు ప్రభుత్వం స్పందించి ఆ ఎన్యుమరేటర్ పై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. . ఎన్యూమరేటర్ ఒకే ఇంట్లో కూర్చుని వివరాలు నమోదు చేస్తున్న విషయం సోషల్ మీడియా ద్వారా తమ దృష్టికి వచ్చిందని విషయాన్ని ఉన్నతాది కారుల దృష్టికి తీకెళ్ళనున్నట్లు తెలిపారు. ఈ ఎన్యూమరేటర్ స్థానంలో మరోకరిని నియమించి నమోదు చేసిన వివరాలు పున: పరిశీలించనున్నట్లు తెలిపారు. వివరాల నమోదు లో ఎన్యుమరేటర్ లు నిర్లక్షయం గా వ్యవహరిస్తే ఉన్నతాదికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకొనున్నట్లు పేర్కొన్నారు

## దండుమల్కాపురంలో దివీస్ ఉచిత వైద్య శిబిరం

*చౌటుప్పల్, నవంబర్ 23 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని జెడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలల్లో దివీస్ యాజమాన్యం సౌజన్యంతో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని డా॥జయంత్ ఆధ్వర్యంలో నిర వ్వహించగా వైద్యులు పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు వైద్య సేవలు అందించి ఉచితంగా సమకూర్చిన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ భాస్కర్, వెబ్బర్ చైల్డ్ హోం స్కూల్ ప్రిన్సిపల్ కోటేశ్వర్‌రావు, వైద్య సిబ్బంది శ్రీనివాస్, దివీస్ అధికారులు ఎస్.సాయికృష్ణ, వి.వంశీకృష్ణ తదితరులున్నారు.

## కొనసాగుతున్న అయ్యప్ప మాలాదారణ భక్తులకు అన్నదానం

*చౌటుప్పల్, నవంబర్ 22 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం గుర్రం వెంకటేశం–విమల దంపతులు వారి కుమారులు కోడలు గుర్రం బాస్కర్, దేవిప్రియల దంపతులు, గుర్రం ధనుంజయ్య, రాజేశ్వరీల దంతపతులు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి, ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా, తూర్పాటి శంకర్, చింతల సాయిలు, ఉప్పు ఆంజనేయులు, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, మొగుదాల రమేష్, బొడిగె బాలక్రిష్ణ, కాంశెట్టి చంద్రశేఖర్, తాడూరి పరమేష్, గోశిక నర్సింహా, టి.నర్సింహా, బాలరాజు, బీమిడి మోహన్‌రెడ్డి, సుక్క సుదర్శన్, తిరందాసు జగన్నాధం, బొడ్డు రాజేందర్‌రెడ్డి, రాజశేఖర్, వెంకటస్వామి, కేతరాజు మహేష్, శ్రీను, నరసింహాస్వామి తదితరులున్నారు.

### పారదర్శకంగా డాటా ఎంట్రీ పనులను చేపట్టాలి.

*త్రిపురారం. ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇటీవల చేపట్టిన సామా జిక,ఆర్థిక, విద్య, రాజకీయ, కుల గణన సామాజిక సర్వే డాటా ఎంట్రీ పనులను సమగ్రంగా, పారదర్శకంగా ఎల ాంటి తప్పులకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా నిర్వహిం చాలని తహసిల్దార్ గాజుల ప్రమీల అన్నారు. శనివారం ఆమె ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి, సహాయ గణాంకాధికారి దివ్యలతో కలిసి డాటా ఎంట్రీ పనులను పరిశీలించారు. ఈ నెల 9 నుండి 18 వరకు నిర్వహించిన కులగణన ఇంటింటి సర్వేలో మ ండలంలోని 32 గ్రామపంచాయతీలలో ని 114 ఈబీల ద్వారా పదిమంది పర్యవేక్షకుల ఆధ్వర్యంలో ఎన్యు మరేటర్లు13,700 ఇండ్లలో సేకరించిన వివరాలను అంతర్జాలంలో నమోదు చేసే ప్రక్రియను ఈనెల 30లోగా పూర్తిచేసేలా చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు.

# విద్యుత్ పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**కొడారి వెంకటేష్ వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు.**

*భువనగిరి ,నవంబర్ 23 ప్రభాతవార్త :*

జిల్లాలో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న విద్యుత్ వినియోగదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం భువనగిరి జిల్లా కేంద్రంలోని డివిజనల్ ఇంజనీర్ ఆఫ్ ఎలక్ట్రికల్ కార్యాలయం లో "విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (ప్రత్యేక కోర్టు)" సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ మాట్లాడుతూ భువనగిరి డీఈ కార్యాలయం లో "ఫ్యూజ్ ఆఫ్ కాల్ రిజిష్టర్" ను విద్యుత్ వినియోగదారులకు అందుబాటులోకి తేవాలని కోరారు. వినియోగదారుల సేవా కేంద్రం(సీ ఎస్ సీ)లో సేవల వివరాలను, గృహ అవసరాలకు (డొమెస్టిక్), వ్యాపారం (కమర్షియల్), వ్యవసాయ (అగ్రికల్చర్) అవసరాలకు కావలసిన మీటర్లకు డీడీ అమోంట్, డీడీ ఎవరి పేరుమీద తీయాలనే వివరాలను పొందుపరచాలని ఆయన కోరారు. రూరల్ ఏఈ, పట్టణ ఏఈ , ఈ ఆర్ ఓ కార్యాలయాల పేర్లను సూచించే బోర్డులను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కొందరు విద్యుత్ అధికారులు, విధులను సక్రమంగా నిర్వర్తించడం లేదని , సమయపాలన కూడా పాటించడం లేదని ఆయన ఆరోపించారు. విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక(ఈ సీ జి ఆర్ ఎఫ్) చైర్మన్ పి. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఫ్యూజ్ ఆఫ్ కాల్ కొరకు 1912 నంబర్ ను ఉపయోగించాలని కోరారు. వేదిక ద్వారా ప్రతి నెలా సమావేశాలు నిర్వహిస్తూ, విద్యుత్ సమస్యలైన లో ఒల్టేజ్, కొత్త కనెక్షన్స్ , మీటర్ బిల్లింగ్, పేరు మార్పు మొదలగు సమస్యలు పరిష్కారం చేస్తున్నామన్నారు. సిటిజన్ చార్టర్ లో పేర్కొన్న ప్రకారం సకాలంలో సేవలందిస్తామన్నారు. భువనగిరి వినియోగదారుల సేవా కేంద్రం లో వారం లోపు సూచికలు ఏర్పాటు చేయాలని, వివిధ కార్యాలయాల బోర్డులను కూడా ఏర్పాటు చేయాలని డీఈ ని ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక మెంబర్ ఫైనాన్స్ ఎస్. రామాంజనేయ నాయక్, యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్ ఈ సుధీర్ కుమార్, డీ ఈ ఎస్. వెంకటేశ్వర్లు, ఎస్ ఏ ఓ లు బాలచంద్రుడు, శ్రీనివాసాచారి, ఏడీ లు ఆనంద్ రెడ్డి (భువనగిరి) మచ్చేంధర్ ( బీబీనగర్) రాజశేఖర్ ( ఆలేరు) బాలు (మోత్కూరు), ఏఈ , సాయికృష్ణ , వినియోగదారుల సంఘాల ప్రతినిధులు మాటూరి బాలేశ్వర్, పొలిశెట్టి అనిల్ కుమార్, విద్యుత్ వినియోగదారులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు



## విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాండా చదువుపై శ్రద్ధ వహించాలి.....ఎంఈఓ భాస్కర్.

*వలిగొండ నవంబర్ 23 ప్రభాతవార్త :*

విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచనలు,సలహాలు పాటించి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చదువుపై శ్రద్ధ వహించాలని మండల విద్యాధికారి సుంకోజు బాస్కర్ సూచించారు.శనివారం స్థానిక పవిత్రత్మ ఇంగ్లీష్ మీడియం పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గని మాట్లాడుతూ స్కూల్ యాజమాన్య ప్రోద్బలం, ఉపాధ్యాయుల శ్రమ పలితంగా ఉత్తమ పలితాలు అందిస్తున్నారు. చదువుతో పాటు సాంస్కృతిక,వ్యాసరచన పోటీల్లో కూడా ప్రతిభ కనబడడం అభినందనీయ విశయమని అన్నారు.పదవ తరగితిలో ఉత్తమ ఫలితాలు సాదించిన విద్యార్థులను సన్మానించడం విద్యార్థులకు చదువుపై శ్రద్ధ పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిస్టర్ జయంత,ఫాదర్స్ జాన్ పాల్, ఆంటోనీ ,ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా పడి పూజలు

*భువనగిరి రూరల్ నవంబర్ 23 ప్రభాతవార్త :*

పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా శనివారం ఆర్ నరేంద్ర శర్మ, నిరాకర్ సాహు పంతులు ఆధ్వర్యంలో పడిపూజలు నిర్వహించారు. ఈ పూజాకార్యక్రమంలోమాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, కొలుపుల అమర్, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి దిడ్డి సత్యం గురు స్వామి, శ్యాంసుందర్ ఘటాని,చీకటిమల్ల రాములు, పాలకుర్తి వేణుమాధవ్, గాదె శ్రీనివాస్, జిడిగం లక్ష్మయ్య, ఉపేష్ నామోజు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు.



## కుటుంబ సర్వే వివరాలు డేటా ఎంట్రీ పక్కడ్ బందీగా నిర్వహించాలి

*వలిగొండ నవంబర్ 23 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సర్వే వివరాలు డేటా ఎంట్రీని పక్కడ్ బందీగా నిర్వహించారని స్పెషల్ ఆఫీసర్ జగన్నాథ రావు అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న డాటా ఎంట్రీని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలను సారం నిర్వహిస్తున్న కుటుంబ సర్వే ఇప్పటివరకు 90 పూర్తయిందని,మిగిలిన 10 సోమవారం వరకు పూర్తి చేస్తామని అన్నారు. సర్వే చేసి వివరాలు డాటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేసి ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా చేస్తామని అన్నారు. ఆయన వెంట ఎంపీడీవో జితేందర్ రెడ్డి, ఎంపీ ఓ కేదారీశ్వర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## చేప పిల్లలను పంపిణీచేయాలని వినతి

*భువనగిరి ,నవంబర్ 23,ప్రభాత వార్త:*

జిల్లాలో 2024 25 సంవత్సరానికి గాను చేప పిల్లలు పంపిణీ చేయాలని కోరుతూ శుక్రవారం జిల్లా మత్స్యశాఖ సహకార సంఘాల చైర్మన్ పాశం సంజయ్ బాబు ఆధ్వర్యంలో శనివారం భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు వినతి పత్రం అందజేశారు. 202425



సంవత్సరానికి గాను చేప పిల్లల సరఫరా కోసం యాదాద్రి భువనగిరి జిల్లాలో టెండర్ వేయడం జరిగిందని, జిల్లాలో మొత్తం ఒక కోటి 50 లక్షల చేప పిల్లలు పంపిణీ కోసం టెండర్ వేశారని ,కేవలం 70 లక్షల చేప పిల్లలకు మాత్రమే టెండర్ ఖరారు చేయడం జరిగిందని అన్నారు. కోటి యాభై లక్షలకు గాను 57 లక్షలు 80 నుంచి 100 ఎంఎం సైజు గల చేప పిల్లలు, 13 లక్షలకు 35 నుంచి 40 ఎం ఎం సైజు గల చేప పిల్లలు మాత్రమే ఖరారు చేయడం జరిగిందని తెలిపారు. మిగతా 87 లక్షలకు 35 నుంచి 48 సైజు గల చేప పిల్లల కోసం కమిషనర్ కార్యాలయానికి నుంచి కేటాయించాలని, జిల్లాలో సుమారు 400 చెరువులలో చేపలు పిల్లలు ఇంతవరకు పంపిణీ చేయలేదన్నారు. చే పపిల్లలను పంపిణీ చేయకపోవడం వలన మత్స్యకారులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని వాపోయారు. మత్స్య కార్మికు లసంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, వెంటనే చేప పిల్లలను సరఫరా చేసేలా చూడాలని కోరారు. వినతిపత్రం అందజేసి నవారిలో మత్స్య కార్మిక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన పీవీ శ్యామ్ సుందర్ రావు

*బీబీనగర్ నవంబర్ 23, ప్రభాతవార్త:*

మండల కేంద్రానికి చెందిన మిట్టకంటి బుచ్చిరెడ్డి రాణి కూతురు పెళ్లి కోసం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీవీ శ్యామ్ సుందర్ రావు



30,000/ రూపాయలు ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. ఆడబిడ్డ పెళ్లికి కాష్టాలు కారణం కాకూడదని వారికి అండగా ఉంటానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు పొట్ట నవీన్ కుమార్, దేవరుప్పల శ్రీధర్, వెంపటి సుదర్శన్,పొట్ట మహేష్,పొట్ట భాస్కర్ తదితరులు పాల్గొన్నారు..

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

*భువనగిరి రూరల్ నవంబర్ 23 ప్రభాతవార్త :*

మండలం పరిధిలోని తాజ్ పూర్ లో ముస్లిం మైనారిటీకి చెందిన షేక్ హనీష్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మరణించడంతో వారి కుటుంబ సభ్యులకు శనివారం తన వంతు సహాయంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ 5000 / అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీనాయకులు పాల్గొన్నారు.



# మీడియా సమాజానికి అద్దం లాంటిది : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ నవంబర్ 23 ప్రభాత వార్త

మీడియా సమాజానికి అద్దం లాంటిదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరి చౌరస్తాలో ప్రెస్ క్లబ్ నల్లగొండ ను కలెక్టర్ ప్రారంభించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో మంచితో పాటు,కొన్ని లోపాలు ఉంటాయని, వాటిని తమ దృష్టికి తీసుకువస్తే జిల్లా యంత్రాంగం తరఫున తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మీడియా సమాజానికి పారదర్శకంగా, స్ఫూర్తితో పనిచేసి సమాజానికి మంచి చేసేందుకు కృషి చేయాలన్నారు. మీడియా ప్రతినిధులకు సంబంధించిన సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని, జర్నలిస్టుల ఇంటి స్థలాల విషయం తనతో పాటు, రాష్ట్ర రోడ్లు, భవనాలు , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి దృష్టిలో ఉందని , ఆ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. నల్గొండ జిల్లాకు శాశ్వత ప్రెస్ క్లబ్ భవనం వస్తుందని అన్నారు. తెలంగాణ సాధనలో జర్నలిస్టుల పాత్ర కీలకమని నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అయితే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జర్నలిస్టులు అణచి వేయబడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు అందరూ ఐక్యంగా ఉంటే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని అభిప్రాయపడ్డారు. ప్రెస్ క్లబ్ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రెస్ క్లబ్ లోగోను బుర్రి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి అభినందనలు తెలిపిన శ్రీనివాస్ రెడ్డి.. జర్నలిస్టులు వార్తల కవరేజీలో నిక్కచ్చిగా వ్యవహరించాలని, అదే సమయంలో వాస్తవ, అవాస్తవాలు నిర్ధారణ చేసుకొని వార్తలు రాయాలని కోరారు. గౌరవ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి చొరవతో సీనియార్టీ ప్రకారం అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు అందజేసేందుకు ప్రయత్నం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రెస్ క్లబ్ కు శాశ్వత భవనం ఏర్పాటు కు తనవంతుగా సహకారం ఉంటుందని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ సంధర్భంగా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం పదవీ బాధ్యతలు స్వీకరించింది. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ ఏడీ వెంకటేశ్వర్లు, నల్గొండ ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,గౌరవాధ్యక్షయులు గార్లపాటి కృష్ణారెడ్డి, ట్రెజరర్ గుండాల యాదగిరి, సీనియర్ పాత్రికేయులు గణేష్, మట్టయ్య, మంజుల, అశోక్ రెడ్డి, విజయ భాస్కర్, కిరణ్ రెడ్డి, అష్వక్ అహ్మద్, సయ్యద్, యాదగిరి, ఉపేందర్, సురేష్, కనకయ్య, భజరంగ్ ప్రసాద్, సుధాకర్, రామకృష్ణ, భాస్కర్, యాదయ్య, కిరణ్, సాదత్ అలీ, శ్రీనివాస్, ఫణీంద్ర, జజాల కృష్ణ, రవీందర్, వెంకటేశ్వర్లు, మదనాచారి పలువురు వీడియో జర్నలిస్టులు, ఫోటో జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు





# నేడు జరిగే ప్రజా పాలన వార్షిక విజయోత్సవాలను విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 23 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి డిసెంబర్ 7 నాటికి ఒక సంవత్సరం పూర్తి అవుతున్న సందర్భంలో ప్రభుత్వం అధికారికంగా ప్రజా పాల న, ప్రజా విజయోత ్సవాలను ప్రభుత్వం నిర్వహిసు ్తందని ఇందులో ప్రజా ప్రతినిధులు, అధికారులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోరారు. ఈ విజయోత్సవాల సంబరాల్లో భాగంగా హుజూర్‌నగర్ పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్ నందు ఆదివారం సాయంత్రం 5గం.లకు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ విజయోత్సవాల కార్యక్రమాల నిర్వహణలో భాగంగా అన్ని రంగాల ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసేందుకు హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్య క్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావులతో కూడిన త్రిసభ్య సమన్వయ కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని సంబరాలను విజ యవంతం చేయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోరారు.



# ప్రజా పాలన కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 23 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించే ప్రజా పాలన విజయోత్సవ సంబరాల కార్యక్రమం సందర్భంగా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ శనివారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మం త్రి ఉత్ ్తమ్ కుమార్‌రెడ్డితోపాటు పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాలొ ్గంటున్నట్లు ఆయన తెలిపారు. ఏర్పాట్లలో భాగంగా పార్కింగ్, అతిధులు, ప్రజా ప్రతినిధులకుఅవసరమైన అన్ని ఏర్పాట్లు ఎలాంటి లోటు పాట్లు లేకుండా అధికారులు సమన్వయంతో పని చేసి కార్యక్రమం విజయవంతం చేయడానికి కృషి చేయాలని స్థానిక అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తోపాటు ఆరీ ్డవోలు వి.శ్రీనివాసులు, కె.సూర్యనారాయణ, మున్సిపల్ కమీషనర్ కె.శ్రీనివాసరెడ్ ్డి, స్థానిక అధికారులు పాలొ ్గన్నారు.



# మిల్లుకు వెళ్లిన ధాన్యం వెనక్కి తిరిగి రావడంతో రైతు మనస్థాపంతో ఆత్మహత్యాయత్నం

తుంగతుర్తి.నవంబర్ 23. ప్రభాతవార్త

ఓ రైతుకు చెందిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో కాంటా అయ్యి మిల్లుకు వెళ్లిన ధాన్యం మళ్లీ వెనక్కి రావడంతో తీవ్ర మనస్తాపానికి చెందిన రైతు దంపతులు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మండల పరిధిలోని అన్నారం ధాన్యం కొనుగోలు కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది.... మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన మట్టపల్లి వీరయ్య58 బస్తాలు పూస పెళ్లి శ్రీనివాస్ 205 బస్తాలు. పోగుల రామకృష్ణారెడ్డి 245 బస్తాలు సౌల తండాకు చెందిన గుగులోతు కీమా 180 బస్తాలు మొత్తంగా 688 బస్తాల వరి ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రంలో తేమ శాతం పరిశీలించి సంబంధిత ఏ ఈ ఓ ధ్రువీకరి ంచి.ధాన్యాన్ని కాం టా వేసి లారీ లో.ఎక్కించి కోదాడలోని వెంకటరమణ ట్రేడర్స్ బాల భాస్కర రైస్ మిల్లుకు ఈనెల 17న పంపించారు. కానీ మిల్లు వారు ధాన్యాన్ని పరిశీలించి ధాన్యం రంగు మారిందని మాకొద్దు అంటూ కొర్రీలు పెట్టారు. దీంతో ధాన్యం యజమానులు మిల్లు వారితో మాట్లాడి క్వింటాకు మూడు కిలోల చొప్పున కటింగ్ ఉంటుందని చెప్పారు. ఆ తదుపరి క్వింటాకు 7 కిలోలు చొప్పున కటింగ్ ఉంటేనే ధాన్యాన్ని దిగు మతి చేసుకుంటా మనీ కరాకండిగా చెప్పారు. దీంతో 17వ తారీఖున మిల్లుకు వెళ్లిన లారీ 23 వ తారీకు రోజు శనివారం వద్దు దిగుమతి చేసుకోమని వెనక్కి పంపించారు. దీంతో తీవ్రంగా మనస్థాపానికి.చెందిన రైతుగుగులోతు కీమా దంపతులు ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. దీంతో అక్కడే ఉన్న రైతులు వారించడంతో ప్రమాదం తప్పినట్లు అయ్యింది. విషయం తెలుసుకున్న తుంగతుర్తి తాసిల్దార్ దయానందం ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చి రైతుల యొక్క గోసను విన్న అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ పౌరసరఫరాల అధికారితో మాట్లాడి రైతులకు చెందిన దాన్యంతో కూడిన లారీని వేరే మిల్లుకు పంపిస్తున్నట్లు చెప్పడంతో సమస్య సద్దుమణిగింది .





# ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ వీరారెడ్డి

మోటకొండూర్ నవంబర్ 23 ప్రభాత వార్త :

మండలంలోని రెసిడెన్షియల్ స్కూల్లో చదివే విద్యార్థులకు ఆహారం విషయం లో శుచి, శుభ్రత పాటించే విధంగా జాగ్రత్త లు పాటించాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అధికారులను ఆదేశించారు శనివారం మోటకొండూర్ మండలం లోని బాలికల బి. సి రెసిడెన్షియల్ స్కూల్ నూ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉన్న పప్పు, బియ్యం, గుడ్లు, తదితరవాటిని తనిఖీ చేశారు. ఎక్కువ కాలం నిల్వ ఉంచిన, పురుగు పట్టిన, తేది అయిపోయినా సరుకులను ఉపయోగించ రాదని, నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. విద్యార్థులకు మంచి రుచికరమైన ఆహారాన్ని అందించాలన్నారు. తాజా కూరగాయల్ని ఉపయోగించాలన్నారు. వంట పాత్రలను కూడా శుభ్రం చేసి వండాలన్నారు.వంట వండే ప్రదేశాన్ని, విద్యార్థులకు వడ్డించే ప్రదేశాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచాలన్నారు.విరామం సమయంలో మొలకల తో తయారు చేసిన రాగి జావ ను అదనపు కలెక్టర్ రుచి చూడడం జరిగింది. విద్యార్థులతో మా ట్లాడుతూ జీవితంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఎదు ర్కోవడానికి ధైర్యంగా ఉండా లన్నారు ఈ కార్యక్రమం లో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ జయ లక్ష్మి,ప్రిన్సిపాల్ జ్యోతి, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ స్వాతి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ముస్లిం మైనార్టీ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 23 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ శనివారం సాయంత్రం పట్టణంలోని ముస్లిం మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలను ఆకసి ్మకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో అన్ని వసతులు సక్రమంగా ఉన్నాయా, లేవా అని ప్రిన్సిపాల్ రహనాబేగంను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార ్థినిలకు మంచినీటి సమస్య ఉన్నదని ప్రిన్సిపాల్ తెలియజేయగా ఆర్వో ప్లాంట్ శాంక్షన్ చేస్తానని కలెక్టర్ తెలిపారు. అలాగే విద్యార్థినిలతో మాట్లాడి వారితో కలిసి భోజనం చేసి భోజనం, టిఫిన్ నాణ్యతతో సక్రమంగా పెడుతున్నారా అని విదా ్యర్థినిలను జిల్లా కలెక్టర్ అడగగా అన్ని మంచిగా పెడుతున్నారని విద్యార్థినిలు తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా ఇంటర్, 10వ తరగతిలో 100శాతం ఫలితాలు వచ్చాయని ఈసారి కూడా 10వ తరగతి, ఇంటర్ పరీక్షల్లో మంచి ఫలితాలు వచ్చేలా ప్రిన్సిపాల్, ఉపాధా ్యయినిలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వారిని కోరారు. ఇంటర్‌లో విద్యార్థినిలు మంచి మార్కులు సాధించినా, 10వ తరగతిలో 10/10 మార్కులు సాధిం చిన విద్యార్థులకు మంచి బహుమతి అందిస్తానని విద్యార్థినిలకు హామీ ఇచ్చి మంచిగా చదివి రాణించాలని కోరారు. ఆయన వెంట ఆర్డీవో వి.శ్రీనివాసులు, మున్సి పల్ కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయినిలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

